# కర్నూలు | నంద్యాల వార్త

5 ఫిబ్రవరి 2026 గురువారం పేజీలు 4


## ముఖ్యమంత్రి పర్యటనకు.. కట్టుదిట్టమైన భద్రత..!

: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్..
: 1200 మంది పోలీసులతో భారీ బందోబస్తు..
: పోలీసులు అప్రమత్తంగా ఉండాలి..
: ఏర్పాట్ల పై ఆరా తీసి పరిశీలించిన.. కర్నూలు ఎస్పీ



**కర్నూలు ఫిబ్రవరి 04 ప్రభాతవార్త ప్రతినిధి**

ఫిబ్రవరి 6 న శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు మండలం , కలుగొట్ల గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో హెలిప్యాడ్, ప్రజావేదిక ఏర్పాట్లను కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ భద్రత ఏర్పాట్లను బుధ వారం పరిశీలించారు.ముఖ్యంత్రి హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ , ఇతర భద్రత ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పటిష్ఠ భద్రత కు పోలీసు బందోబస్తు ఏర్పాట్ల గురించి మాట్లాడారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా సంయుక్తంగా రెవిన్యూ , పోలీసులు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే రూట్ రూఫ్ టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభ ప్రాంగణం , తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే మఫ్టీ పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగిలాలు , బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసు అధికారులు , పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. ఇందులో జిల్లా ఎస్పీతో పాటు ముగ్గురు అడిషనల్ ఎస్పీలు, 8మంది డిఎస్పీలు, 55 మంది సిఐలు, 88 మంది ఎస్సైలు , 297 మంది ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుళ్ళు , 485 మంది కానిస్టేబుళ్ళు , 61 మంది మహిళా పోలీసులు, 191 మంది హోంగార్డులు, 2 సెక్షన్ల ఎఆర్ పోలీసులు, 14 స్పెషల్ పార్టీ బృందాలను బందోబస్తు విధులకు కేటాయించారు. జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ లతో పాటు సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ , ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, హోంగార్డు డిఎస్పి ప్రసాద్ , కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , టీడీపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ , సిఐలు, ఎస్సైలు ఉన్నారు.

## ఆధునీకరణతోనైనా.. చివరి ఆయకట్టుకు.. నీరు అందేనా..!?

**ఆదోని విద్య ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

దశాబ్దాలుగా శిథిలావస్థకు చేరిన తుంగభద్ర లో లెవెల్ కెనల్ కరువు సీమ కర్నూలు జిల్లాకు వరప్రదాయని 1953 1957 వరకు నిర్మాణం చేపట్టి తుంగభద్ర కుడి కాలువను పూర్తి చేశారు. అప్పటినుండి పాలకుల నిర్లక్షయంతో శిథిలావస్థకు చేరిన కాలువ చివరి ఆయకట్టు వరకు నీటిని అందించలేకపోయింది. దీంతో రైతాంగం నానా అవస్థలు పడ్డారు. గత 30 సంవత్సరాల నుండి చివరి ఆయకట్టు బీడు భూములుగా మారాయి కర్నూలు జిల్లా రైతాంగానికి అత్యంత కీలకమైన నీటి వనరు ఈ తుంగభద్ర కుడి కాలువ దశాబ్దాలుగా కళ్ళముందే కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్న చివరి ఆయకట్టవరకూ నీరందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు ప్రతి సంవత్సరం కాలువకు మరమ్మత్తుల పేరుట కోటాధి రూపాయలను ఇచ్చిస్తున్న కాలువ పరిస్థితి“ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే “అన్నట్లు ఉంది ఇప్పటికైనా పూర్తిస్థాయిలో కాలువ ఆధునీకరణ ( లైనింగ్ మరియు పూడికతీత) పనులు పూర్తిస్థాయిలో పూర్తి అవుతున్నందున జిల్లా రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు కృష్ణా నదికి ఉపనది అయిన తుంగభద్ర నదిపై అప్పటి హైదరాబాద్ ప్రభుత్వం మద్రాస్ ప్రెసిడెంట్ సంయుక్తంగా తుంగభద్ర ప్రాజెక్టును 1943లో ప్రారంభించి 1953 నాటికల్లా పూర్తి చేసి దీన్ని బహుళార్థక ప్రాజెక్టుగా రూపొందించారు 1953 నుండి కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు ఉమ్మడి



ప్రాజెక్టుగా ఇది మారింది కర్ణాటక లోని బళ్ళారి రాయచూర్, ఆంధ్రప్రదేశ్లోని కర్నూల్ అనంతపురం జిల్లాలకు త్రాగు సాగునీరు అందిస్తూ అనేక గ్రామాల ప్రజల గొంతు తడుపుతుంది ఈ డ్యాం నుండి కుడివైపు లో లెవెల్ కెనాల్ ఎడమవైపు హై లెవెల్ కెనాల్ లెఫ్ట్ బ్యాంక్ కాల్వలో కూడా నిర్మించారు ఈ లోలెవెల్ కెనాల్ కర్నూలు జిల్లాలో 1,52,000 ఎకరాలకు సాగునీరు అందిస్తూ దాదాపు 200కు పైగా గ్రామాలకు తాగునీరు అందిస్తుంది కానీ కాలక్రమంలో ఈ ఎల్ ఎల్ సి కెనాల్ పూర్తిగా శిధిలావస్తాస్థితిలో చేరి డ్యామ్ లో నీరు





ఉన్న పంట పొలాలకు నీరు అందించలేని పరిస్థితులకు చేరుకుంది పొలాలకు నీరు అందించాల్సిన కాలువ ప్రతి వ్యవసాయ సంవత్సరంలో రెండు మూడుసార్లు గండ్లు పడి సకాలంలో నీరు అందక రైతాంగం నానా అవస్థలు పడుతుంది. దీంతో సకాలంలో పంటలు సాగు చేయలేక సరైన దిగుబడులు రాక ప్రతి సంవత్సరం రైతు నష్టాలకు గురవుతున్నాడు. దీంతో గత ప్రభుత్వాలు బడ్జెట్లో కేంద్రం 50 శాతం రాష్ట్రాలు మరో 50 శాతం నిధులు కేటాయించి ఆధునీకరణ పనులకు పూనుకొని నాలుగు సంవత్సరాలలో...

● వివరాలు 2లో

## లేబర్ కోడ్స్.. ఎవరికీ.. ప్రయోజనం..!?

**కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన కార్మిక చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. చాలా రాష్ట్రాలు ఈ చట్టాల అమలకు సంబంధించిన కసరత్తును ఇప్పటికే పూర్తిచేసి అవసరమైన నిబంధనలను రూపొందించాయి. కొన్ని నెలలుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ చట్టాలు అమల్లోకి వస్తే ఉద్యోగుల జీతం మొదలుకొని వీక్లీ ఆఫ్ వరకు అనేక మార్పులు జరుగనున్నాయి. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ కోడ్ వర్తించదు. కార్మికుల కోసం కేటాయించిన మొత్తం 29 చట్టాలను కలిపి నాలుగు కోడ్ల గా మార్చింది. ఇందులో నాలుగు చట్టాలను వేతన కోడ్ 9 చట్టాలను సోషల్ సెక్యూరిటీ కోడ్ 13 చట్టాలను ఆక్యుపేషనల్ సేఫ్టీ హెల్త్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ మరో మూడు చట్టాలను ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోట్లుగా రూపొందించింది. సంఘటిత అసంఘటిత రంగ కార్మికులందరికీ వీటి ద్వారా ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం అంటుంది. అయితే వీటి వల్ల కార్మికులకు ఉద్యోగులకు కలిగే లాభం కన్నా నష్టం ఎక్కువ అని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఇవన్నీ సంస్థలకు ప్రభుత్వానికి మాత్రమే లాభం చేకూర్చే చర్యలని వామపక్ష కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి.**



**కర్నూలు ఫిబ్రవరి 04 ప్రభాతవార్త ప్రతినిధి**

కొత్త కోడ్ ప్రకారం ఉద్యోగి మూల వేతనం అతడి జీవితంలో సగం ఉండాలి అని చెబుతోంది పీఎఫ్ వాటా పెరుగుతుంది ఫలితంగా ప్రైవేట్ సెక్టార్ ఉద్యోగుల చేతికి అందే నెల జీతం తగ్గే అవకాశం ఉందని కార్మిక సంఘ నేతలు అంటున్నారు. అయితే రిటైర్మెంట్ తర్వాత వచ్చే పిఎఫ్ గ్రాటివిటీ పెరుగుతాయి. పదవి విరమణ తర్వాత ఉద్యోగులు మెరుగైన జీవితం గడిపేందుకు ఇది తోడ్పడుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఈ కోడ్ ప్రకారం స్త్రీ పురుషులకు సమాన వేతనం ఇవ్వాల్సి ఉంటుంది. కొత్త చట్టాలు అమలైతే వర్కింగ్ అవర్స్ 12 గంటలకు పెరుగుతుంది . అంటే ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటలకు బదులు 12 గంటల పాటు పనిచేయాలని ఉద్యోగులను యాజమాన్యాలు కోరువచ్చు. ఈ లెక్కన వారంలో మూడు వీక్లీ ఆఫ్ లు వస్తాయి కానీ దీనివల్ల ఉద్యోగి ఆరోగ్య కుటుంబ జీవితంపై ప్రభావం పడుతుంది. కాబట్టి దీనివల్ల పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చునే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే వారానికి గరిష్టంగా 48 గంటలు మాత్రమే పని చేయాల్సి ఉంటుందని చట్టం చెబుతోంది. ఒకవేళ కంపెనీ ఎనిమిది గంటలు మాత్రమే పని చేయించుకుంటే వారంలో ఒక వీక్లీ ఆఫ్ మాత్రమే వస్తుంది. ఆక్యుపేషనల్ సేఫ్టీ హెల్త్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ లోని సెక్షన్ 25 ఒకటి ఉద్యోగుల రోజుకి 8 గంటల నుంచి పని చేయకూడదు అని చెబుతోంది కానీ 25 1 బి సంస్థలు ఉద్యోగులతో 12 గంటలు పని చేయించుకోవచ్చని చెబుతోంది. ఎటువంటి నిబంధనలు లేకుండా పనిగంటలను 12 గంటలకు మించి పెంచే విస్తృత అధికారాలను సంస్థ యజమానులకు ఈ నిబంధన ఇస్తోందని కార్మిక సంఘాల నాయకులు అంటున్నారు. సెక్షన్ 26 (1) ప్రకారం ఉద్యోగులు వారంలో ఆరు రోజులను మించి పని చేయకూడదు కానీ సెక్షన్ 26(2) ఈ నిబంధనను సడలించే అధికారాన్ని ప్రభుత్వానికి ఇస్తుంది. వారాంతపు సెలవులు లభించని పక్షంలో ఆ ఉద్యోగికి రెండు నెలల లోపు అందుకు పరిహారంగా..

● వివరాలు 2లో

## మోరాయించిన.. సిగ్నల్ లైట్స్..!

: నాసిరకం సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేశారా..?
: 39లక్షల వ్యయంతో సిగ్నల్ లైట్లు ఏర్పాటు.
: ముచ్చటగా 7 రోజులకే మోరాయించిన సిగ్నల్ లైట్లు
: ప్రజాధనం వృథా అయ్యేనా..!?

**ఆదోని ఫిబ్రవరి 04 ప్రభాతవార్త :**



ట్రాఫిక్ నియంత్రణ నివారించేందుకు కాల అనుగుణంగా టెక్నాలజీతో ఏర్పాటుచేసిన సిగ్నల్ లైట్లు ఆదోని పట్టణంలో ఎమ్మిగనూరు సర్కిల్ మరియు బీమాస్ సర్కిలలో సిగ్నల్ లైట్లు దాదాపు 39 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన లైట్లను జనవరి 29న ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సిగ్నల్ లేట్ల పర్యవేక్షణ ఏర్పాటు లను మునిసిపల్ అధికారులు చూసుకుంటారు. అయితే సిగ్నల్ లైట్లను ప్రారంభించి ముచ్చటగా ఏడు రోజులు కాకముందే మోరాయించడం చూసి ఆదోని పుర ప్రజలు అవక్కయ్యారు. అయితే గత వైసిపి ప్రభుత్వం లో దాదాపు 10లక్షల రూపాయలతో మున్సిపాలిటీతో సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ అవి పని చేసిన దాఖలు లేవని ఆదోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ట్రాఫిక్ నిబంధనలతో వాహనదారులు నిబంధన అతిక్రమిస్తే వాహనదారులకు చెక్ పెట్టి ఈ చలనతో పాటు వాహనదారులకు చెక్ పెట్టేందుకు ఈ టెక్నాలజీ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేశారు. ఇదే సిగ్నల్స్ లైట్స్ విషయమై బుధవారం జరిగిన కౌన్సిలర్లో కొందరు కౌన్సిలర్లు ప్రభుత్వం మారినప్పుడల్లా సిగ్నల్స్ లెక్కలు ఏర్పాటు చేస్తూ మున్సిపాలిటీ ప్రజాధనాన్ని వృధా చేస్తారని మున్సిపల్ కమిషనర్ను నిలదీశారు. పాత సిగ్నల్ లైట్లు ఎక్కడున్నాయో ఏమయ్యాయో కొందరు కౌన్సిలర్ కోరారు.ఏది ఏమైనాప్పటికీ ముచ్చటగా ఏడు రోజులకే సిగ్నల్ లైట్లు మొరాయించటంతో పాలు అనుమానాలకు తావిస్తోంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**: మంత్రి టీజీ భరత్ కర్నూలు హాస్పటల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి చెందిన 5 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు ఆయన పంపిణీ చేశారు. రాయచూరు పరశురాముడు అనే వ్యక్తికి రూ.20,933, షేక్ సాజిదా అనే మహిళకు రూ.50,800, శ్యామల దేవి అనే మహిళకు రూ.40,437, షబానా కాతూన్ అనే మహిళకు 25,655, శ్రియాన్స్ కు రూ.1,16, 255ల చెక్కులు అందించారు. మొత్తం రూ. 2,54,080 విలువ చేసే చెక్కులు బాదితులకు ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.



## ప్రజా సమస్యలు పట్టని జగన్ అరాచక రాజకీయాలు

**: పట్టాభిరామ్ విమర్శలు**

**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి4, ప్రభాతవార్త :**



ప్రజా సమస్యలను విస్మరించి కుట్ర రాజకీయాలు చేస్తున్నారంటూ వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డిపై రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె. పట్టాభిరామ్ తీవ్ర విమర్శలు చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2019-2024 మధ్య జగన్ పాలనలో జరిగిన అరాచకాలు, ప్రజాస్వామ్య విఘాతం ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రశ్నించిన తెలుగుదేశం పార్టీ నేతలపై పోలీసులను ఉపయోగించి దాడులు చేయించారని గుర్తు చేశారు. పార్టీ కార్యాలయంపై దాడులు, కార్యకర్తలపై హింస వంటి ఘటనలను మరిచి ఇప్పుడు నీతిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలపై మాట్లాడే అర్హత జగన్కు లేదని, మహిళలను గౌరవించడం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమకు నేర్పించారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తుండటాన్ని తట్టుకోలేక కుల, మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తిరుమల లడ్డూ కల్తీ అంశం నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకే డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. వైసీపీ పాలనలో దాడులు, హత్యలు పరమావధిగా మారాయని, అలాంటి వారు చంద్రబాబు పాలనను విమర్శించే స్థాయిలో లేరని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పూల నాగరాజు యాదవ్, గుడిసి రామకృష్ణ, నాగరాజు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీపు ఢీకొట్టడంతో యువకుడు మృతి



**ఆదోని క్రైమ్ ఫిబ్రవరి 4 , ప్రభాతవార్త :**

ఆదోని మండలం బైచిగిరి సమీపంలో ఆదోని పట్టణాని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన పవన్ కుమార్ వయసు 30 సంవత్సరాలు పెసల బండ గ్రామంలో జరిగిన దేవర ఉత్సవంలో పాల్గొని తిరిగి ఆదోని కి వస్తుండగ బైచిగిరి గ్రామం బైపాస్ లో వెనక నుండి కర్ణాటక జీపు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు యువకుడు



కుటుంబానికి తెలియడంతో విషాదం చేయాలో అల్లుకున్నాయి.

## క్యాన్సర్ నియంత్రణకు అవగాహనే ఆయుధం

**- క్యాన్సర్ దినోత్సవంలో మంత్రి టీజీ భరత్**



**కర్నూలు మున్సిపల్, ఫి బ్రవరి 4, ప్రభాతవార్త:**

క్యాన్సర్ నియంత్రణకు అవగాహనే ప్రధాన ఆయుధమని ప్రారంభదశలో గుర్తిస్తే క్యాన్సర్ను పూర్తిగా అదుపులోకి తీసుకురావచ్చని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బచ్చు జానకిరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక సమావేశ భవనంలో పారిశుద్ధ్య కార్మికులకు క్యాన్సర్ వ్యాధి లక్షణాలు నివారణ మార్గాలు ముందస్తు పరీక్షల ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా 9 నుంచి 14 ఏళ్ళ కార్మికులకు పిల్లలకు క్యాన్సర్ నిరోధక టీకాలు వేశారు. ఈసందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధులపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉంద న్నారు. క్యాన్సర్పై భయం కాకుండా జాగ్రత్త అవసరమని, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం చేయించుకోవాలని మంత్రి సూచించారు. నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ నగర స్వచ్ఛతలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ గుర్తించి బచ్చు జానకిరాం ఫౌండేషన్ వారు రూ.2500 విలువైన క్యాన్సర్ నిరోధక టీకాలను కార్మికుల పిల్లలకు ఉచితంగా ఇవ్వడం సంతోషకరం అన్నారు. బచ్చు జానకిరాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రవీంద్ర బాబు, బి సాయివాణి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో తన వంతు సామాజిక బాధ్యతగా అనేక కార్యక్రమాలు చేపట్టామని క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు ఒక్కొక్కటికి రూ.2500ల విలువైన హెచ్పీవి క్యాన్సర్ నిరోధక టీకాలు ఒకసారి, అరు నెలల తరువాత మరోసారి వేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో నగరమేయర్ రామయ్య, డిప్యూటి కమిషనర్ సతీష్ కుమార్రెడ్డి, ప్రజారోగ్యధికారి డా.నాగప్రసాద్, బొ ందిలి క్యాన్సర్ చైర్మన్ విక్రంసింగ్ పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**పాములపాడు, ఫి బ్రవరి 4, ప్రభాతవార్త:**

పాములపాడు మండలంలోని వివిధ గ్రామాల బాధితకుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.7,23,053ల చెక్కులను నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పంపిణి చేశారు. కృష్ణారావు పేటలో కృష్ణ కుటుంబానికి రూ.38,612లు, తుమ్మలూరు లో అసన్మియాకు రూ.55, వేలు, అతావుర్ హిమాన్కు రూ.20 వేలు, మిట్టకందాల గ్రామంలో వంశీకృష్ణకు రూ.1,12,934లు, మద్దూరులో పఠాన్ షహిన్బీకు రూ.25,574 లు, వేంపెంటలో ఏ రామకృష్ణకు రూ.20 వేలు, ఎం వెంకటాద్రికి రూ.34 వేలు, ఎర్రగూడూరులో డి చత్రునాయక్ రూ.25 వేలు, పాములపాడు గ్రామంలో ఎం కృష్ణవేణికి రూ.70 వేలు, ఎస్ అన్వర్బాషకు రూ.1,51,954లు, జూటూరులో కృపారావుకు రూ.50 వేలు, చెలిమిల్లలో కె రాజమ్మకు రూ.42,795లు, విలక్ష్మీదేవికి రూ.23,084 లు, ఇస్కాల గ్రామంలో తరుణ్కుమార్కు రూ.24,100ల చెక్కులను ఎమ్మెల్యేపంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి సహాయ నిధి అందచని సహాయనిధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యధిక రాష్ట్రంలో బాధిత కుటుంబాలకు సహాయ నిధి నుండి చెక్కులను అందించి కుటుంబాలకు భరోసాగా నిలిచారు. ఈప్రభుత్వం ప్రతిఒక్కరికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడివోచంద్రశేఖర్,నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీలు హరినాధ్ రెడ్డి, వెంకటేశ్వర్రావు, సొసైటి చైర్మన్లు గోవిందు, లక్ష్మీకాంత్రెడ్డి వివిధ గ్రామాల నాయకులు వెంకటేశ్వర్రెడ్డి, కృష్ణయ్య, మధుసూధన్రావు, కృష్ణారెడ్డి, భాస్కర్రెడ్డి, సర్పంచ్లు మాణిక్యమ్మ, వరప్రసాద్రావు, నబిరసూల్, తదితరులు పాల్గొన్నారు.




# లేబర్ కోడ్స్..ఎవరికీ.. ప్రయోజనం..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** సెలవులు ఇవ్వాల్సి ఉంటుంది ఇక ఉద్యోగికి ఏడాదిలో ఇచ్చే సెలవుల్లో ఎలాంటి మార్పు ఉండబోదు అలాగే కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు 180 రోజులు దాటిన తర్వాత లీవులు పొందచ్చు ప్రస్తుతం 240 రోజులు దాటాకే సెలవులు వస్తున్నాయి అయితే జూలై 1 నుంచి ఈ చట్టాలను అమలు చేయాలని కేంద్రం పట్టుదలగా ఉంది. అయితే ఇప్పటివరకు 23 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు మాత్రమే కొత్త కార్మిక చట్టాలకు సంబంధించి నియమ నిబంధనలను రూపొందించే ఈ చట్టాలను పార్లమెంట్ ఆమోదించినప్పటికీ ఉమ్మడి జాబితాలో ఉండటం వల్ల ఆయా రాష్ట్రాలు కూడా వీటిని నోటిఫై చేయాల్సి ఉంటుంది. గతంలో నెలకు 50 గంటలుగా ఉన్న అదనపు పని గంటలు కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే 125 గంటల వరకు పెరుగుతుంది. అయితే ఓవర్ టైం పని చేసినందుకు ఉద్యోగి అనుమతి కూడా అవసరం లేదు కొత్త కోడ్లో ఓవర్ టైం ఎన్ని గంటలు చేయించుకోవచ్చని విషయంపై ఎటువంటి నిబంధనలు లేవని కార్మిక సంఘం నాయకులు అంటున్నారు. ఉద్యోగులతో అధనపు గంటలు పని చేయించుకునేందుకు సంస్థల యజమానులకు పూర్తి హక్కుల్ని ఇస్తుంది అయితే ఓవర్ టైం కి చెల్లించాల్సిన వేతనాల గురించి కూడా ఈ కోడ్ నిర్వచించకపోవడం ఉద్యోగులకు పెద్ద మైనస్. కొత్త చట్టాలు మహిళలకు అన్ని రంగాల్లోనూ పని చేసే హక్కును కల్పిస్తున్నాయి. వారి అంగీకారంతో నైట్ షిఫ్ట్ లలో కూడా పని చేయించుకోవచ్చు అయితే అందుకు తగిన భద్రత పని ప్రదేశాల్లో సౌకర్యాలను సంస్థల యజమానులు కల్పించాల్సి ఉంటుంది. ప్రభుత్వం చెబుతున్నట్లు ఈ కోడ్లు కార్మికుల ప్రయోజనాల కోసం కాదని పెట్టుబడిదారీ వర్గాల ప్రయోజనాలు కార్పొరేట్ల ఆదాయం పెంచు కోవడం కోసమే అని కార్మిక సంఘ నాయకులు అంటున్నారు. భారత్ లో ఇప్పటివరకు ఎక్కువ కంపెనీలు ప్రావిడెంట్ ఫండ్ కింద బేసిక్ శాలరీలో 12 శాతం అందిస్తున్నాయి.కొత్త నిబంధన ప్రకారం బేసిక్ పెరుగుతుంది గ్రాస్ సాలరీలో బేసిక్ సాలరీ కనీసం 50పెంచాల్సి ఉంటుంది కాబట్టి ప్రావిడెంట్ ఫండ్ వాటా లో అటు ఉద్యోగి షేర్ ఇటు కంపెనీ షేర్ కూడా పెరుగుతుంది.అయితే కంపెనీలపై కూడా కొంత భారం పడొచ్చు ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ సెక్షన్ రెండు ఫిక్స్ టర్మ్ ఉద్యోగాన్ని చట్టబద్ధం చేస్తుంది. కనుక సంస్థలు ఫిక్స్ టర్మ్ కాంట్రాక్టు కింద ఉద్యోగులను నియమించుకోవచ్చు నిర్ణీత కాలపరిమితి ముగియగానే ఉద్యోగులకు ఎటువంటి నోటీసు పరిహారం ఇవ్వకుండా ఉద్యోగం లోంచి తొలగించవచ్చు అయితే వీరికి కూడా పెర్మనెంట్ ఉద్యోగుల మాదిరిగానే ఒక సంవత్సరం పాటు విధులు నిర్వహిస్తే గ్రాడ్యుటీకి అర్హత సంపా దిస్తారు కాంట్రాక్టును 11నెలలకే ఇస్తే గ్రాడ్యుటీ పొందేందుకు అర్హత ఉండదు.సంస్థ యజమానులు ఈవిధానాన్ని తమప్రయోజనానికి వాడుకుంటే అని ట్రేడ్ యూనియన్లు అంటున్నాయి.

**ప్రభుత్వం ఏం చెబుతోంది :**

నవంబర్ 21, 2025 నుండి అమల్లోకి వచ్చిన 4 కొత్త లేబర్ కోడ్‌లు వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు, వృత్తి భద్రత పాత కార్మిక చట్టాలను సరళీకరిస్తూ, కనీస వేతనాలు, పీఎఫ్, గ్రాట్యుటీ, మరియు సురక్షితమైన పని పరిస్థితులను కల్పిస్తాయి. ముఖ్యంగా, ప్రాథమిక వేతనం మొత్తం సీటీసీ లో 50 ఉండాలి, ఇది ఉద్యోగుల పీఎఫ్ , గ్రాట్యుటీ పెరగడానికి మరియు యజమానులపై బాధ్యతకు దారితీస్తుంది. 4 కొత్త **లేబర్ కోడ్‌ల వివరాలు :** వేతనాల కోడ్ 2019 : ఇది కనీస వేతనాల చట్టం 1948, వేతనాల చెల్లింపు చట్టం 1936, బోనస్ చట్టం 1965, మరియు సమాన వేతన చట్టం 1976 లను విలీనం చేస్తుంది. అందరికీ కనీస వేతనం మరియు వేతనాల యొక్క కొత్త నిర్వచనం సీటీసీ లో 50 ప్రాథమిక వేతనం వర్తిస్తుంది. సామాజిక భద్రత **కోడ్ 2020 :** ఇది ఉద్యోగుల భవిష్య నిధి, ఉద్యోగుల రాష్ట్ర బీమా , గ్రాట్యుటీ మరియు ప్రసూతి ప్రయోజనాలను కవర్ చేస్తుంది. స్థిర కాలపు ఉద్యోగులకు 1 సంవత్సరం తర్వాతనే గ్రాట్యుటీ పొందే అవకాశం ఉంది. **పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020 :** ఇది పారిశ్రామిక వివాదాల చట్టం, ట్రేడ్ యూనియన్ల చట్టం మరియు స్టాండింగ్ ఆర్డర్స్ చట్టాలను కలుపు తుంది, దీనివల్ల కంపెనీలు సులభంగా మూసివేత, లేఆఫ్ లేదా ఉద్యోగుల నియామకం (ఫ్లెక్సిబిలిటీ) చేసుకోవచ్చు. **వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020 :** ఇది పని ప్రదేశంలో భద్రత, ఆరోగ్యం, మరియు పని గంటలు వంటి నియమాలను నిర్వచిస్తుంది. అలాగే మహిళలకు రాత్రి షిఫ్టులలో పనిచేయడానికి అనుమతి ఇస్తుంది. **ప్రధాన మార్పులు:** వేతన నిబంధన: బేసిక్ జీతం మొత్తం సీటీసీ లో 50 తగ్గకూడదు. గ్రాట్యుటీ: స్థిర కాలపు ఉద్యోగులకు 1 సంవత్సరం పూర్తయితే గ్రాట్యుటీ లభిస్తుంది. పని గంటలు: గరిష్టంగా 12 గంటల పని దినం రోజుకు 89 గంటలు నిబంధనలు మారవచ్చు, కానీ గరిష్ట పరిమితి 12 వరకు ఉండే అవకాశం ఉంది. పీఎఫ్ / ఈఎస్ఐ : అన్నిరంగాల కార్మికులకు సామాజిక భద్రత విస్తరింఐబడుతుంది. ఈ సంస్కరణలు కార్మికులకు మెరుగైన భద్రతను మరియు పరిశ్రమలకు సరళమైన కార్మిక చట్టాలను అందించే లక్ష్యంతో రూపొందించబడ్డాయని ప్రభుత్వం చెబుతోంది.

**కొత్త లేబర్‌కోడ్స్ కార్మికులహక్కులను హరిస్తున్నాయి :** కార్మిక సంఘాలుకొత్త 4 లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను హరిస్తున్నాయని పేర్కొంటూ పలు కార్మిక సంఘాలు (సీఐటీయూ, ఏఐటీయూసీ) దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. కార్మిక సంఘాల ప్రధాన వాదనలు కొత్త నిబంధనల ప్రకారం రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటల వరకు పెంచే అవకాశం ఉందని, ఇది కార్మికులపై తీవ్ర ఒత్తిడిని కలి గిస్తుందని సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. 300 కంటే తక్కువ మంది కార్మికులు ఉన్న సంస్థలు ప్రభుత్వ అనుమతి లేకుండానే తొలగింపులు లేదా మూసివేతలకు పాల్పడవచ్చు. గతంలో ఈ పరిమితి 100 మంది కార్మికులుగా ఉండేది. సమ్మెకు వెళ్లే ముందు కనీసం 14 రోజుల ముందు నోటీసు ఇవ్వడం తప్పనిసరి చేయడం వల్ల కార్మికుల బేరసారాల శక్తి తగ్గుతుందని సంఘాలు వాదిస్తున్నాయి. పారిశ్రామిక సంస్థలలో శాశ్వత ఉద్యోగాల కంటే ఫిక్స్‌డ్‌టర్మ్ (నిర్దిష్ట కాలపరిమితి) ఉపాధికి ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని, దీనివల్ల దీర్ఘకాలిక ఉద్యోగ భద్రత ఉండదని వారు భావిస్తున్నారు. మహిళలను రాత్రి షిఫ్టుల్లో పని చేసేందుకు అనుమతించడం వల్ల వారి భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, తగిన రక్షణ చర్యలు లేవని మహిళా కార్మిక సంఘాలు అభ్యంతరం చెబుతున్నాయి. అలవెన్సులను 50 కి పరిమితం చేయడం వల్ల చేతికి వచ్చే వేతనం తగ్గే అవకాశం ఉందని, ఇది మధ్యతరగతి కార్మికులపై భారం చూపుతుందని వారు వాది స్తున్నారు. ప్రభుత్వం ఈ కోడ్‌లను "కార్మిక అను కూలమైనవి" అని పేర్కొంటున్నప్పటికీ, కార్మిక సంఘాలు వీటిని "కార్పొరేట్ అనుకూలమైనవి"గా భావిస్తూ వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తు న్నాయి. ఈ చట్టాలు ఏప్రిల్ 1, 2026 నుండి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చే అవకాశం ఉంది.

## జిల్లాలో తొలి మహిళా హెవి వెహికల్ డ్రైవర్‌గా లక్ష్మీదేవి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి అభినందనలు**



**నంద్యాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాలో హెవి వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు పొందిన తొలి మహిళగా అరుదైన ఘనత సాధించిన లక్ష్మీదేవిని జిల్లా యంత్రాంగం తరుపున జిల్లా కలెక్టర్ రాజకుమారి అభినందించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఆమె సాధించిన ఈవిశిష్ట విజయాన్ని జిల్లా కలెక్టర్ కొనియాడుతూ ఇది జిల్లాలోని మహిళలకు గర్వకారణమని తెలిపారు. సాధారణ ఆటో నడిపే స్థాయి నుండి ప్రారంభించిన పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగిన లక్ష్మీదేవి లారీ, బస్సు వంటి భారీ వాహనాలు నడిపే శిక్షణను విజయవంతంగా పూర్తిచేసి హెవి వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు పొందారని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ రంగమైనా మహిళలు వెనకడుగు వేయకుండా ధైర్యంగా ముందడుగు వేస్తేవిజయాన్ని సాదించగలరనే విషయానికి లక్ష్మీదేవి ఉదాహరణ అన్నారు. ఈమె సాధించిన ఈ విజయం మహిళలకు ఎంతోమంది మహిళలకు ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. లక్ష్మీదేవి ధైర్యం, పట్టుదల, కష్టపడే తత్వం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా యంత్రాంగం పేర్కొంది.

## మైపర్‌లో క్యాన్సర్ దినోత్సవం



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం, ముందస్తు గుర్తింపు, నివారణ మరియు సమానమైన చికిత్స అవసరాన్ని తెలియజేయడం లక్ష్యంగా మైపర్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆద్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్యాన్సర్ అనేది కేవలం ఒక వ్యాధిమాత్రమే కాదు ఇది సమాజం మొత్తం బాధ్యత తీసుకోవాల్సిన ఒక సవాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం, ప్రమాదకర అలవాట్లు నివారించడం, సమా జానికి వైద్యపరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నియంత్రిం చవ్చని ఈకార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులు క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గాపాల్గొని ప్రజారోగ్య పరిరక్షణలో తమ సామాజిక బాద్యతను చాటుకునా న్రు. క్యాన్సర్ సంరక్షణలో ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు మనమంతా కలిసి ముందుకు సాగుదాం.

## పొగాకుతో తయారయ్యే వాటిని వదిలేద్దాం



**ఆళ్లగడ్డ. ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** నేటి సమాజంలో యువత ఎక్కువశాతం పొగాకుతో తయారు అయ్యే సిగరెట్టు, బీడిలు, గుట్కా, రాజ, ఖైనీ, జర్ధా వంటివి కాల్చినా, నమిలినా కూడ ఆరోగ్యానికి హానికరం అని వాటిని వదిలేద్దాం, క్యాన్సర్‌ను ఓడిద్దామని డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ తెలిపారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత ్సవం సందర్భంగా అహోబిల ప్రాధమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని ఓబులంపల్లె జిల్లాపరిషత్ ఉన ్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యవిద్యా కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో క్యాన్సర్ అన్నివర్గాల వారిలో ధనిక, పేద అని తేడా లేకుండా చాపకింద నీరులా కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందన్నారు. భవిష్యత్తులోప్రతి ఇంట్లో క్యాన్సర్ పెషెంట్లు ఉండే పరిస్థితులున్నాయని మూడు రకాల క్యాన్సర్ వ్యాధుల లక్షణాలను అవగాహనతో ప్రాధమిక దశలోనే అందుబాటులో ఉన అదునిక సాంకేతిక పద్దతులతో నిర్ధారణ పరీక్షల ద్వారా గుర్ ్తించి తక్షణ చికిత్సలు ప్రారంభిస్తే క్యాన్సర్ వ్యాధిని పూర్తిగా ఓడించవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఆశోక్, ఆరోగ్యకార్యదర్శి ఉశేన్‌బి, ఆశా కార్యకర్తలు విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వానం



**మహానంది, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా జరిగే ఉత్సవాలకు రావాలని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి బుధవారం మహానంది దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి ఆహ్వానపత్రికను అందజేశారు. వేదపండితులు రవిశంకర్ అవధాని నాగేశ్వరశర్మ, ప్రధాన అర్చకులు అర్జున్‌శర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్ధన్‌శర్మ, శంకరయ్య, ఏఈవో మధు, సూపరింటెండెంట్ శశిధర్‌లు ఉన్నారు.

## నా శబ్దమే మీ పంటకు రక్ష



**రుద్రవరం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఆధునిక వ్యవసాయంలో రైతన్నలు సాగుచేసిన తమ పంటలకు రక్షణగా ఆధునిక పద్దతులను పాటిస్తు ముందుకు సాగుతున్న సందర్భాలను మనం నేటి దినాల్లో చుస్తున్నాం. మండలంలోని అనేక గ్రామాల్లో రైతులు సాగుచేసుకున్న మొక్కజొన్న, మినుము, వేరుశనగ, వరి పంటలకు రక్షణ కంచలుగా రకరకాలుగా అధునిక పద్దతులుగా రైతన్నలు జిగేల్ పేపర్లు, సినిమాల పాటలను, చీరెలను ఏర్పాటుచేసుకుంటూ రైతన్నలు ముందుకు సాగుతున్నారు. రైతన్నలు పంట పొలాలకు రక్షణ కంచలుగా ఏర్పాటుచేసిన పద్దతులను బాటసారులు యాత్రికులు చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు. రైతన్నలు సాగుచేసిన పంటలకు రక్షణగా ఉన్న జిగెల్ పేపర్లు పగలు పలపల చీకటి పడితే మెరుపులా ఇలాంటి మెరుపులతో శబ్దాలతో రక్షణ నిస్తు పాటల రీళ్లు కంచలుగా పెద్దజీవాల నుండి అటు పగలు, ఇటు రాత్రి సమయాల్లో పంటగా అడ్డుగా ఉంటూ చీరెలు రక్షణను ఇస్తు మూగజీవాలను పంట పొలాలకు రాకుండా వెనక్కుపంపుతున్నాయి. రైతన్న సొంత ఆలోచనలతో పంట నష్టపోకుండా ఉండేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నదాంట్లో ఎలాంటి సందేహం లేకపోవడంతో ఇదే పద్దతులు పాటిస్తున్నారు.

## గురుకుల ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోండి

**వెల్దుర్తి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** గురుకుల ప్రవేశాలకు అర్హులైన విద్యార్థినీలు ధరఖాస్తు చేసుకోవాలని డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మీప్రసూన అన్నారు.మండల కేంద్రమైన వెల్దురి పట్టణ సమీపంలోని డాక్ టర్.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల,కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరానికి ప్రవేశ పరీక్ష రాసేందుకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ధరఖాస్తుల స్వీకరణ 20-1-2026 నుంచి 19-02-2026 తేదిలోపు ఆన్‌లైన్ ద్వార ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## తప్పిపోయిన విద్యార్థులు తిరిగి వచ్చారు..



**వెల్దుర్తి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన పదో తరగతి విద్యార్థులు ఇద్దరు (స్నేహితులు) తప్పిపోయినట్లు వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో గత నెల31న తల్లితండ్రులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై నరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.ఇదే విషయాన్ని వార్తపత్రికలు ప్రచురించాయి.స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో చదివే షేక్.హుస్సేన్,షేక్.అబ్దుల్‌రహిమాన్‌లు ఇద్దరు స్నేహితులుగా ఉండడంతో వారి ఇళ్లలో తల్లితండ్రులు ఇటీవల బాగా చదువుకోవాలని మీరు పదోతరగతి పరీక్షలు వ్రాయాల్సి ఉంటుందని మందలించారు.దీంతో వారు భయపడి ఇంట్లో చెప్పకుండా పాఠశాల నుంచే వెళ్లిపోయి రైలు ఎక్కి హైదరాబాద్‌కు చేరుకున్నారని తెలిసింది.అక్కడ మసీద్‌లో ఉన్నారు.ఆ విద్యార్థుల వద్ద డబ్బులు సైతం అయిపోవడంతో కొత్తగా హైదరాబాద్‌లో ఉంటే ఎలా బతకాలి అని ఆలోచించి తిరుగు ప్రయాణమై బుధవారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు.వెల్దుర్తి ఎస్సై నరేష్ ఆద్వర్యంలో హెడ్‌కానిస్టేబుల్ నర్సిరెడ్డి విద్యార్థుల తల్లితండ్రులను పిలిపించి ఆ విద్యార్థులను అప్పజెప్పారు.ఇకపై ఇలాంటి పనులు చేయవద్దని పోలీసులు వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## శ్రీరాముల వారి దేవాలయాల నిర్మాణానికి సహకారం అందించాలని వినతి

**– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతిని కోరిన నెల్లిబండ మాజీ సర్పంచ్**



**దేవనకొండ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త;** మండలంలోని నెల్లిబండ గ్రామంలోని శ్రీరాముల వారి దేవాలయ నిర్మాణానికి నిధులు, సహాయ సహకారాలు అందించాలని నెల్లిబండ మాజీ సర్పంచ్ మల్లికార్జునగౌడ్ ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతిని కోరారు. ఈ మేరకు బుధవారం ఆలూరులో టీడీపీ ఇన్‌చార్జిని కలిసి వినతి పత్రం అందించారు. నెల్లిబండ మాజీ సర్పంచ్ మల్లికార్జునగౌడ్ మాట్లాడుతూ అలాగే కప్పట్రాళ్ల స్టేజీ నుంచి నేరేడుప్పల క్రాస్ వరకు సుమారుగా 7 కి.మీ. రోడ్డు నిర్మాణం గురించి, నెల్లిబండ, బండగట్టు గ్రామాలకు సీసీ రోడ్లు, డ్రెయినేజీ కోసం రూ.50 లక్షలు నిధులు మంజూరయ్యేలా చూడాలని విన్నవించారు. ఇందుకు స్పందించిన టీడీపీ ఇన్‌చార్జి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అభివృద్ధి పనులు చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాయకులు లింగ్న, నరసయ్య, వడ్ల కృష్ణ, రంగస్వామి, శ్రీనివాసులుగౌడ్ పాల్గొన్నారు.

## ఆధునీకరణతోనైనా.. చివరి ఆయకట్టుకు.. నీరు అందేనా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** పూర్తిచేయాలని నిబంధనతో ముందుకు కదిలాయి. ఈ ఆధునీకరణ వల్ల కాల్వకు గండ్లు పడకుండా నీరు వృధా కాకుండా వదిలిన నీళ్ళు పూర్తిగా పంట పొలాలను తడిపే విధంగా ఆధునీకరణ పనులు చేపట్టింది ఎల్.ఎల్.సి ద్వారా ఖరీఫ్ లో ఒక లక్ష 51 వేల 134 ఎకరాలకు, రబీ లో 1, లక్ష 7, 610 ఎకరాలకు కర్నూలు జిల్లాలోని హలహర్వి హులగుంద ఆదోని కౌతాళం కోసిగి మంత్రాలయం పెద్దకడబూరు ఎమ్మిగనూరు నందవరం గోనెగండ్ల క్రిష్ణగిరి బెళగల్లు కోడుమూరు గూడూరు కల్లూరు కర్నూలు వరకు దీని ద్వారా నీరు అందాల్సి ఉంది అయితే ఈనాడు రెండు మూడు మండలాలకు తప్ప మిగిలిన మండలాల్లోని ఆయకట్టు భూములకు నీరు అందని పరిస్థితి తుంగభద్రా డాం మొత్తం నీటి నిలువ సామర్థం 212 వేల టీఎంసీల నిల్వ సామర్థం ఉంది అందులో ఎల్ఎల్సీ కెనాల్కు 24 వేల టీఎంసీలు నీటి విడుదల చేయాల్సి ఉన్న ఏనాడు 12 నుండి 15 వేల టీఎంసీల కు నుంచి రావడం లేదని అధికారిక లెక్కనే చెబుతున్నాయి. దీంతో గత ప్రభుత్వాలు ఎల్ఎల్సీ కెనాల్ ఆధునీకరణకు 179 కోట్లు కేటాయించింది అందులో 116 కోట్లు ఖర్చు చేసి ఆధునీకరణలు 90 శాతం మేరా పూర్తయిందని అధికారులు చెబుతున్నారు కర్ణాటకలోని 250 కిలోమీటర్ల నుండి 75 కిలోమీటర్లు ఆధునీకరణ ఆంధ్ర సరిహద్దు వరకు చిన్న చిన్న పనులు మినహా మొత్తం పూర్తయిందని అధికారులు తెలిపారు ఆంధ్ర ఆధీనంలో ఉన్న 48 కిలోమీటర్ల ఎల్ఎల్సీ కెనాల్ ను స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పూర్తయింది కొసమెరుపు ఏమిటంటే ఎల్ఎల్సీ కెనాల్ 90 శాతం మేరకు కర్ణాటక తుంగభద్ర బోర్డు ఆధీనంలో ఉండడంతో" కర్ర ఉన్నవాడిదే పెత్తనం"అన్న చందంగా వైభాగంలో కర్ణాటక రైతాంగం నీటి చోరీకి పాల్పడుతూ ఉన్న జిల్లా యంత్రాంగం గుడ్లప్పగించి చూడడమే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ముందు ముందు నీటి చోరీని అరికట్టే తప్ప తమకు చివరి ఆయికట్టు వరకు నీరందే పరిస్థితి ప్రస్నార్థకమేనని రైతులు సందేహ పడుతున్నారు.

## ఇరుముడితో శ్రీశైలం బయలుదేరిన ఎమ్మెల్యే



**మంత్రాలయం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఇరుముడితో బుధవారం శ్రీశైలం బయలుదేరారు. అంతకముందు రాంపురంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి తులసీ అర్చన, అభిషేకం తదితర పూజల్లో పాల్గొన్నారు. శ్రీశైలం దేవస్థానానికి బయలుదేరి వెళ్లారు.

## కేంద్ర బడ్జెట్‌లో అంగన్‌వాడీలకు కేటాయింపులు పెంచాలి

**– సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు**



**మంత్రాలయం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంగన్‌వాడీలకు కేటాయించిన నిధుల పట్ల సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో నిధులను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి సీనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవన్నారు. గత బడ్జెట్‌లో కేటాయింపులు కంటే తక్కువగా కేటాయించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచడంలేదని, వేతనాలు పెరగాలంటే బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు పెంచాలని కోరారు. ప్రస్తుతం అంగన్‌వాడీలకు ఇస్తున్న వేతనంలో కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.2700 మాత్రమే ఇస్తుందన్నారు. ఆయాలకు రూ.1300 మాత్రమే ఇస్తుందన్నారు. వేతనాలు పెరగాలంటే బడ్జెట్‌లో కేటాయింపులు పెరగడం వల్ల సాధ్యమవుతుం దన్నారు. చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించడానికి అవసరమైన బడ్జెట్‌ను కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను సవరించి కేటాయింపులను పెంచి బడ్జెట్‌లను ఆమోదించాలని కోరారు. ఐసీడీఎస్ పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ మండల నాయకులు జయరాజు, సీఐటీయూ నాయకులు ప్రాణేష్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు విశాలాక్షి, భీమేశ్వరి, కళ్యాణి నిర్మల, ప్రమీల, శ్వేత, స్వప్న, ఇందిరా పాల్గొన్నారు.

## టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**గోనెగండ్ల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, మేజర్ సర్పంచ్ హైమావతి,బేతాల బడేసా, రామాంజినేయులు,అన్నారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని రూ.35 లక్షలతో హెల్త్ సెంటర్ భవన నిర్మాణంకు సర్పంచ్ హైమావతి భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ మండలంకు మూడు హెల్త్ సెంటర్లు మంజూరయ్యాయని ఒక్కొక్క సెంటర్ నిర్మాణంకు రూ.35 లక్షలను ప్రభుత్వం విడుదల చేసిందాన్నారు. గోనెగండ్ల,హెచ్ కైరవాడి,ఒంటెడుదిన్నె గ్రామాలలో హెల్త్ సెంటర్‌లను నిర్మింస్తున్నట్లు వారు తెలిపారు. నూరఅహ్మద్, రహంతుల్లా,అడ్వకేట్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రంగముని, మురళినాయుడు, భారతం రహంతుల్లా, కోత్తింటి ఫకృద్దిన్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పదిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి



**గోనెగండ్ల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ప్రతి పాఠశాలలో ఉన్న పదవ తరగతిలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు డీఈవో సుధాకర్ సూచించారు.బుధవారం మండలంలోని పలు పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు.విద్యార్థులతో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 75 రోజుల జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు అమలు విధానాన్ని పరిశీలించారు.విద్యార్థులలో విద్యాసామర్థ్యాన్ని స్వయంగా తెలుసుకున్నారు. గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. వందరోజుల కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. పాఠశాలలో విద్యాబోధన ఎలా సాగుతుం దని విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. వారి సమాదాన పత్రాలు ముల్యాంఖన ఏవిదాంగా జరుగు తుందో పరిశీలించారు. ఎంఈవో కార్యాలయంను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.

**ఉన్నతపాఠశాలను డిప్యూటీ డీఈవో పరిశీలన-:** గోనెగండ్లలోని ఉన్నత పాఠశాలను ఆదోని డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.వందరోజుల కార్యచరణ ప్రణాళిక సబ్జెక్ట్‌లపై ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు.వారికి తగు సూచనలు సలహాలు అందజేశారు. జీనియస్ గ్లోబుల్ స్కూల్‌ను ఆయన తనిఖీ చేశారు.మౌళిక వసతులను పరిశీలించారు.ఎంఈవో రామాంజినేయులు, నీలకంఠ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి టెక్కేస్వామి మహోత్సవాలు



**అవుకు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** అవుకు మండల పరిధిలోని ఎరుమల కొండల్లో వెలసిన టెక్కే స్వామి దర్గా ఉరుసు (శ్రీ హజరత్ అపాంశావలి కాదరి బాబా దర్గా) మహోత్సవాలు నేటి నుంచి ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెదేపా సీనియర్ నాయకులు గుడాల మురళీధర్ రెడ్డి, గూడాల ప్రతాపరెడ్డిలు బుధవారం తెలిపారు. ఘనంగా జరిగే ఈ మహోత్సవాలకు కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉండడంతో గుడాల బ్రదర్స్ బనగానపల్లె డిపో మేనేజర్ తో చర్చించి భక్తులకు రవాణా సౌకర్యం లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టెక్కేస్వామి దర్గాను చేరుకునేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5వ తేదీ గంధం, 6 వ తేదీ ఉరుసు, 7వ తేదీ జియారత్ తో వేడుకలు ముగుస్తాయి. అక్కడికి వచ్చే భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



**అవుకు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** రైతన్నల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అవుకు మండల తెదేపా నాయకులు పేర్కొన్నారు. బనగానపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, అవుకు మండల తెదేపా నాయకులు ఉగ్రసేనారెడ్డి, రమణా నాయక్, మోట్ల రామిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి లు బుధవారం అవుకు రిజర్వాయర్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తర్వాత అవుకు రిజర్వాయర్ కు ఉన్న సమస్యలను తీర్చి సాగునీటిని పుష్కలంగా అందిస్తున్నారని తెలిపారు. అలాగే గత వైకాపా ప్రభుత్వంలో రైతన్నలు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఆ పరిస్థితి లేదని రిజర్వాయర్లో పుష్కలంగా సాగునీరు అందుతుందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయసుకు కూడా విలువ ఇవ్వకుండా వైసిపి నాయకులు బాధ్యత లేని వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏం చెబితే అదే మాట్లాడే స్థాయికి వైసిపి నాయకులు దిగజారారన్నారు. నారా చంద్రబాబు నాయుడు లేకపోతే రాయలసీమకు ఈ స్థాయిలో సాగునీరు వచ్చేది కాదని ముఖ్యంగా ముచ్చుమరి లాంటి ప్రాజెక్టు లేకపోతే ఈరోజు పరిస్థితి ఏమైఉండేదో ఆలోచించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి పనులు చేపడుతుందని తెలిపారు. ప్రధాన, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులు, కాలువల ఆధునికరణ, చెరువులు, వాగుల అభివృద్ధి ద్వారా రైతులకు స్థిరమైన నీటి వనరులు అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత పాలనలో సాగునీటి రంగంలో జరిగిన జాప్యం, నిర్లక్ష్యం, నిధుల కొరత కారణంగా అనేక ప్రాజెక్టులు నిలిచిపోయాయని, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాక పెండింగ్ ప్రాజెక్టులను సమీక్షించి స్పష్టమైన టైంలైన్ తో పనులను ప్రారంభించి విడుదల వేగవంతం చేశారని, తద్వారా సాగునీరు పుష్కలంగా అంది రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నాయకులు పరమేశ్వర్ రెడ్డి, అరుణ్ నాయక్, వడ్డే పుల్లయ్య, మల్లి, పాల్గొన్నారు.

## గ్రూప్-2లో ఉద్యోగం సాధించిన సానియాకు ఘనసన్మానం



**ఆళ్లగడ్డ, ఫి బ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రతిభ అనేది ఒకరి సొత్తు కాదని కష్టపడి చదివితే విజయం వరిస్తుందని ఆళ్లగడ్డ మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ అప్పుస్మ అధ్యక్షులు అమీర్ బాష, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు గంగన్నలు తెలిపారు. స్థానిక శ్రీశారదా శిల్పకల మందిరం అవరణలో గ్రూప్‌పరీక్షల్లో సెక్షన్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించిన సానియాను ప్రముఖ శిల్పి కాళికామాత ఆలయ చైర్మన్ దురుగడ్డ రవీంద్రాచారి ఆద్వర ్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తోటి శిల్పకళా మందిర యజమాని ఎస్‌కే బాషా కుమార్తె సానియా గ్రూప్-2లో విజయం సాధించడంతో తమ సాధించినంత ఉత్సాహంతో ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్రచారి ఆమెకు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేయడం ఆదర్శనీయమన్నారు. కాళికమాత ఆలయ చైర్మన్ దురగడ్డ రవీ ంద్రాచారి ఆలయ కమిటీ మాహిళా నాయకురాలు శిల్పకళాకారులు పాల్గొన్నారు.

## కక్షసాదింపుతో సాధించేది ఏమిలేదు



**బేతంచెర్ల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మనష్యులను మనుష్యులుగా చూడకుండా కక్షసాధింపులతో సాధించేది ఏమిలేదని మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అరాచకాలతోనే నేడు టీడీపీ పార్టీలో వైసీపీ నాయకులు, బుగ్గన కుటింబీకులు చేరుతున్నారని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రసన్న లక్ష్మీ, మండల కన్వీనర్ యల్ల నాగయ్యలతో కలిసి పార్టీలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బుగ్గన కటుంబీకులకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ టీడీపీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బుగ్గన చంద్రారెడ్డి, బుగ్గన ఉదయ్‌కిరణ్‌రెడ్డి, సయ్యద్ మగ్బూల్, మహమ్మద్ రఫీ, రామదుర్గం లక్ష్మణ్, మధు, ఎర్రన్న, పలువురు మహిళలకు పార్టీ కండువా కప్పారు. బుగ్గన విజయలక్ష్మీ మాట్లాడుతూ తాను తన బావ బుగ్గన భాస్కర్‌రెడ్డి భార్య సుశీలమ్మ వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్‌గా పోటీచేసినప్పుడు విజయం కోసం అహర్నిశలు పనిచేశామని ఆ తరువాత రాజారెడ్డి తన కుటుంబ సభ్యుల వివాదంలో తమకు తీరని అన్యాయం చేశారన్నారు. ఆ ప్రభుత్వంలో న్యాయం జరగకపోగా ఈ ప్రభుత్వంలో కోట్ల సుజాతమ్మ తమ సమస్యను పరిష్కరించడంతో పాటు పాలన నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అలాగే నజీర్ ఆహమ్మద్ మాట్లాడుతూ తమకు సంబంధించిన దర్గా ఆస్తుల విషయంలో బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాటలు చెప్పి కాలం గడిపారని ప్రస్తుత ప్రభుత్వంలో సుజాతమ్మ తమ సమస్యను పరిష్కరించడం వల్లే పార్టీలోచేరుతున్నట్లు తెలిపారు. అనంతరం సుజాతమ్మ మాట్లాడుతూ పార్టీలో చేరిన ఏవరికైనా అన్నివిధాల అండగా ఉంటామన్నారు. బుగ్గన సొంత మండలం, సొంత గ్రామంలో ఇంత అరాచకం చేశాడన్నది పార్టీలో చేరుతున్నవారి మాటలు విన్నతరువాత అర్థం అవుతుందని ఏవరి బెదిరింపులకు భయపడవద్దని ఇంకా ఏవరైనా బుగ్గన వల్ల ఇబ్బందులు పడుతుంటే టీడీపీలోకి రావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు కోట్ల సుజాతమ్మను గజమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు న్యాయవాది భాస్కర్‌రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

**ఆదోనిలీగల్, పిబ్రవరి 04, ప్రభాతవార్త;** మార్చి 14న ఆదోని పట్టణంలోని కోర్టు ఆవరణలో జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ బుధవారం తెలిపారు. కోర్టులో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు,మోటార్ యాక్సిడెంట్ కేసులు, భరణం, విడాకుల కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వైసిపి కౌన్సిలర్లు వర్సెస్ మునిసిపల్ కమిషనర్



**ఆదోని, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఆదోని మున్సిపల్ కౌన్సిల్ మరికొద్ది రోజుల్లో ముగుస్తుండగా, చివరి అంకం లో వైసిపి కౌన్సిల్ సభ్యులు అధికార యంత్రాంగం పై నిప్పులు చెరిగారు.గతంలో అధికారులతో దోస్త్ మేర దోస్త్ అంటూ నవ్వులతో పలకరింపులు...నేడు ఏక వచనంతో సంబోధిస్తూ ,రాజకీయం అంటే ఇలా ఉంటుందా అన్న చందంగా చూపించారు. సమావేశం ప్రారంభం నుండే ఒక దశలో ఏమైపోతుందో అని తోటి సభ్యులు వైస్ చైర్మన్ నరసింహులు దగ్గరకు వెళ్ళి సముదాయించి కూర్చోబెట్టారు.అయిన తగ్గేది లేదంటూ మునిసిపల్ కమిషనర్ ను టార్గెట్ చేసుకొని కౌన్సిల్ ను మమ అనిపించారు. వైసిపి కి చెందిన మరో కౌన్సిలర్,విద్యావంతుడు తన సమయస్ఫూర్తి తో మున్సిపల్ కమిషనర్ తీరును ఎండగట్టారు.మున్సిపల్ కమిషనర్ కృష్ణ సైతం తాను చట్టం నిబంధనల ప్రకారమే ముందుకు వెళుతున్నాను అని జవాబు ఇచ్చారు.దీంతో ఆగ్రహించిన సందీప్ రెడ్డి ,అజెండా లో పొందుపరచిన అంశాలపై కౌన్సిల్ అడిగే సమాధానాలకు జవాబు చెప్పాల్సిన కమిషనర్, ప్రతిదానికి యాక్ట్ చూసి చెబుతా అనడం ఎంతవరకు సబబు అంటూ ప్రశ్నించారు.కోపోద్రిక్తుడైన వైస్ చైర్మన్ నరసింహులు మునిసిపల్ కమిషనర్ క్షమాపణలు చెబితే అజెండా పై చర్చ ఉంటుందని లేనియెడల ,కౌన్సిల్ సభ్యుల ఆమోదం లేకుండనే, మున్సిపల్ చైర్మన్,మునిసిపల్ కమిషనర్ ఇద్దరు కలసి ఆమోదం చేసుకోండి అంటూ విమర్శలు చేశారు.మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదని,గతం లో జరిగే మాదిరే, కొన్నింటికి చైర్మన్ ముందస్తు అనుమతితో తీసుకోవడం జరిగిందని సమాధానం ఇచ్చారు.ఎంతసేపటికి వైస్ చైర్మన్ నరసింహులు,సందీప్ రెడ్డి పట్టు వీడకపోవడంతో మరో వైసిపి కౌన్సిలర్ బాలాజీ,మహిళ కౌన్సిలర్ కలుగజేసుకొని ఇలాగే చర్చ ఉంటే అజెండా అంశాలు వాయిదా పడతాయని,నష్టం అధికారులకు కాదు ప్రజలకు నష్టమని త్వరగా ఈ సంగతి తేల్చాలని చైర్మన్ లోకేశ్వరి కు సూచించారు.చైర్మన్ కలుగ జేసుకొని ఇందులో తప్పు నా వైపు నుండి కూడా జరిగిందని ఇకపై ఇలాంటివి పునరావృతం కానిమవ్వమని హామీ ఇస్తూ కమిషనర్ కూడా చెప్పాలని కోరారు.సహనం కోల్పోయిన మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మీ కాళ్ల పట్టుకోవాల అని సంబోధించడంతో కౌన్సిల్ ఒక్కసారిగా స్తబ్ధత నెలకొని నిర్ఘాంతపోయారు. బుధవారం జరిగిన బడ్జెట్,అత్యవసర సమావేశం మునిసిపల్ చైర్మన్ లోకేశ్వరి అధ్యక్షతన జరిగింది. సందీప్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభానికి కౌన్సిలర్లకు పిలుపు ఎందుకు లేదని సమాధానం చెప్పాలని చైర్మన్ ను ప్రశ్నించారు.దీంతో కమిషనర్ సమాధానం చెబుతూ డి ఈ రాజశేఖర్ రెడ్డి కు నోటీస్ జారీ చేస్తామన్నారు.గతంలో 27 లక్షలు వెచ్చించి తెచ్చిన సిగ్నల్స్ ఏమైనవి అని అడిగారు. ఎమ్మెల్యే మారిన ప్రతిసారి మున్సిపాలిటీ నిధులు దుర్వినియోగం చేస్తూ ట్రాఫిక్ సిగ్నల్స్ ను కొంటారా అంటూ మండిపడ్డారు.అజెండా అంశంలో 100 మంది పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించే జీతాలను గత నాలుగు నెలలుగా కౌన్సిల్ అజెండా లో చూపించకుండా చైర్మన్ నుండి ముందస్తు అనుమతితో ఎలా ఆమోది స్తారు అని వైసీపీ కౌన్సిల్ సభ్యులు అభ్యంతరం చేశారు. నరసింహులు సందీప్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ తీర్మానం లేకుండా చైర్ పర్సన్,కమిషనర్ కు అధికారాలు ఉన్నాయా,జీతాలు చెల్లింపు కు ప్రతి ఆరు నెలలకొకసారి కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి అయినప్పటికీ నెల నెల సమావేశాలు జరిగినప్పటికీ ఎందుకు అజెండా లో చేర్చలేదని చైర్ పర్సన్ ను నిలదీశారు.5,10,11 వ నెలలో జరిగిన సమావేశాల్లో ఎందుకు అంశం రాలేదో వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు ఇక్కడ నుండి చైర్ పర్సన్,మున్సిపల్ కమిషనర్, వైసిపి కౌన్సిలర్లు మధ్య మాటల యుద్ధం జరుగగా, భవిష్యత్తులో జరగకుండాచూస్తాం అనడంతో కౌన్సిల్ ముందుకు సాగింది.కౌన్సిలర్ బాలాజీ మాట్లాడుతూ మునిసిపల్ పరిపాలన అధ్వాన్నంగా ఉందని,అభివృద్ధికి ఏ అధికారి సహకరించడం లేదని,ప్రతి పనికి కమిషన్ ఇస్తే పనులు మొదలుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.18 వ వార్డు కౌన్సిలర్ చలపతి జోక్యం చేసుకొని తమ వార్డు లో వాటర్ ట్యాంక్ ,సి సి రోడ్,బోర్ రిపేర్ లకు కౌన్సిల్ ఆమోదం లభించిన నేటికి అధికారులు జనరల్‌ఫండ్ కింద టెండర్లు వేయకపోవడం విచార కరమన్నారు. అధికారుల తప్పిదాలకు ప్రజలకు సమాధానం చెప్పలేక పోతున్నామన్నారు.15 వార్డు మహిళ కౌన్సిలర్ సైతం మునిసిపల్ కార్యాలయం పై నిప్పులు చెరుగుతూ పనులు కావంటూ ఇంటికి వెళ్లిపోవడం విశేషం. 21 వార్డు కౌన్సిలర్ స్పందిస్తూ తమ వార్డు లో 4నెలల క్రితం ఆమోదం పొందిన వాటికికూడా నేటికి పనులు చేపట్టక పోవడం బాధాకరం అని , జవాబు చెప్పాలని డిమాండ్ చేయగా సంబంధిత అధికారి నోటి నుండి మాట రాకపోవడంతో కమిషనర్ జోక్యం చేసుకొని సమాధానం చెప్పడం విశేషం. వైసిపి ప్రభుత్వం లో చెత్త సేకరణకు ప్రతి కుటుంబం నుండి రూ 30 వసూలు చేసి జీతాలు చెల్లిస్తే రాద్దాంతం చేశారు,ఇపుడేమో అదే చెత్త సేకరణకు 24 ఎలెక్ట్రిక్ వాహనాలు ఏర్పాటు చేసి వారికి జీతాలు ఒక్కొక్కరికి రూ 70 వేలు ప్రకారం జనరల్ ఫండ్ లో చెల్లిస్తూ ప్రజలపై పన్ను పెంచింది వాస్తవం కాదా...? కూటమిప్రభుత్వం చేసేది మోసం కాదా...ప్రజలు గమనించాలన్నారు.అధికారులు ఇచ్చిన బడ్జెట్ నివేదికలు సవరణ చేశాకే ఆమోదం తెలుపుతామని తేల్చి చెప్పారు.ఆదోని మున్సిపాలిటీ లో అవినీతి ఎక్కువైందని ఆరోపించారు. ఒకరు ఎస్... మరొకరు నో... కౌన్సిల్ సమావేశాల్లో మునిసిపల్ కమిషనర్ కృష్ణ అజెండాలో 49 అంశాలు,టేబుల్ అజెండాలో 3 అంశాలను చేర్చాడు.సదరు మునిసిపల్ సిబ్బంది అంశాలను చదువుతుండగా,వైసీపీ కౌన్సిలర్లు మధ్య సమన్వయ లోపం కనిపించింది.అంశాలను ఒక కౌన్సిలర్ పాస్ అంటుంటే అదే పార్టీకి చెందిన మరో కౌన్సిలర్ అదే అంశానికి నో అంటూ చెప్పడంతోసిబ్బంది,ఇతర కౌన్సిల్ సభ్యులు అవాక్కయ్యారు. అంశం అందరికీ తెలియకుండానే ఎస్,నో చెప్పడం పట్ల ఒకరిపై ఒకరు సెటైర్లు వేసుకోవడం విశేషం. **కమిషనర్ వివరణ:** బడ్జెట్ ఆమోదం మరొకసారి అనగా మూడవసారి సవరణ కొరకు వాయిదా పడడంపై కమిషనర్ ను వివరణ కోరగా...మూడవ సారి కూడా వాయిదా పడితే రూల్ ప్రకారం మునిసిపల్ చైర్మన్ అనుమతి తీసుకొని జిల్లా కలెక్టర్ కు నివేదికలు అందించవచ్చు.అయితే కౌన్సిల్ సభ్యుల మేరకు బడ్జెట్ సవరణ చేసి ఈ నెల చివరిలో మరో సారి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్కరు ఇంటికి : సమావేశాలు జరుగుతుండగానే మహిళా కౌన్సిలర్లు భోజన విరామ సమయానికే ఇక్కడ ఒరిగేది ఏమి లేదు అనుకున్నారో ఏమో తెలియదు కానీ వాడివేడిగా జరిగే చర్చను గమనించ కుండనే కౌన్సిల్ నుండి లేచిపోవడం విశేషం.బడ్జెట్ ఆమోదం కావాలంటే కోరం అవసరం .అలాంటిది ముగ్గురు మినహాయిస్తే అందరూ మధ్యలోనే ఇంటి బాట పట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌస్, కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## 32 మందికి సి.ఎం.రిలీఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే




**పత్తికొండ,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** నియోజకవర్గం పరిధిలోని పత్తికొండ, తుగ్గలి, క్రిష్ణగిరి, వెల్దుర్తి, మండలాలకు చెందిన 32 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ పంపిణీ చేశారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ కాఆర్యక్రమలో ఎమ్మెల్యే మాట్లాడుతు 32 మందికి రూ.20.62 లక్షలు పేదల ఆరోగ్యానికి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. లబ్దిదారులు సి.ఎం.. డిప్యూటి సహాయ సి.ఎం..పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను విడుదల చేయించేలా చూడాలని వినతి



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త;** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన 30 వేల కోట్లు ఆర్థిక బకాయిలను ప్రభుత్వం చెల్లించేలా చూడాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, నరసయ్యగౌడ్, ఆదోని మండల ప్రధాన కార్యదర్శి లింగన్నలు ఎమ్మెల్యే పార్థసారథిని కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు చేయాలని, 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని, 11వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయాలపై ప్రస్తావించాలని ఎమ్మెల్యే కోరడం జరిగిందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఫిబ్రవరి 14వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్‌లో నిర్దిష్టమైన కేటాయింపు చూపాలన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సమస్యలను ఖచ్చితంగా అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. యూటీఎఫ్ సీనియర్ నాయకులు నారాయణ, ఆవుల బసప్ప, సక్కరి భాస్కర్, జనార్ధన్, రంగన్న, హుసేని, కృష్ణుడు, మల్లయ్య, రాజాసాహెబ్, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**గడివేముల, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త;** క్యాన్సర్ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు పేర్కొన్నారు. మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో వరల్డ్ క్యాన్సర్ డే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, పాఠశాల ఏఓ ఎంబీఎన్ రాఘవేంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాన్నారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి గురించి అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది ఫిబ్రవరి 4న వరల్డ్ క్యాన్సర్ డే జరుపుకుంటామన్నారు. క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తించి సరైన చికిత్సలు తీసుకుంటే వ్యాధి నుంచి బయట పడొచ్చన్నారు. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలన్నారు. కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. అన్ని రకాల క్యాన్సర్స్ కూడా వేగంగా పెరుగుతున్నాయన్నారు. ప్రమాదకరమైన క్యాన్సర్‌ల గురించి విద్యార్థులు, ప్రజలు తెలుసుకోవాలన్నారు. శరీరంలో ఏదైనా భాగంలో గడ్డలు ఏర్పడడం, ఉన్నట్టుండి బరువు తగ్గడం, చిన్నచిన్న పనులకు అలసట, బలహీనత రావడం, చర్మంలో మార్పులు, పుండ్లు మానకపోవడం, జుట్టు ఎక్కువగా రాలిపోవడం తదితర లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సలు తీసుకోవాలన్నారు. క్యాన్సర్ నిర్మూలనకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## రీసైకిలింగ్ ఆర్ట్స్ చేసే వారిని ప్రభుత్వం ప్రోత్సహించాలి



**బనగానపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మండలంలోని పలుకూరు గ్రామంలో జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో రీసైకిలింగ్ ఆర్ట్స్ ద్వారా పర్యావరణహితం కోసంకృషి చేస్తున్న బనగాన పల్లె పట్టణ వాసి ఫణీంద్ర కుమార్ ను బ్రహ్మానంద చారి ఘనంగా సన్మానించడం జరిగింది. బ్రహ్మానంద చారి మాట్లా డుతూ రీసైకిలింగ్ఆర్ట్స్ ప్రభుత్వం దాతలు ప్రోత్సహిం చాలని బ్రహ్మానంద చారి విజ్ఞప్తి చేశారు సన్మాన గ్రహీత పనింద్ర కుమార్ మాట్లాడుతూ దాతలు ప్రభుత్వం ప్రోత్సహిస్తే రీసైకిలింగ్ ఆర్ట్స్‌లో అనేక కళాఖండాలను సృష్టిస్తామని ఆయనఅన్నారు. రాజగోపాల్‌రెడ్డి సైకిల్ షాప్ భాషా కేఈ వెంకటసుబ్బయ్య గౌడ్ కరెంట్ రాజు భాష నాగన్న పాల్గొన్నారు.

## యాగంటిలో మరుగుదొడ్ల నిర్వహణకు వేలం పూర్తి

**బనగానపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మండలంలోని యాగంటిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానము నందు బుధవారం మరుగు దొడ్ల నిర్వహణ బహిరంగ వేలం పాట నిర్వహించారు. పర్యవేక్షణ అధికారి హరి చంద్రారెడ్డి కార్య నిర్వహణ అధికారి డి పాండురంగారెడ్డి చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి ల సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో మరుగుదొడ్ల నిర్వహణ లైసెన్సు హక్కు కొరకు కటికవానికుంట గ్రా మానికి చెందిన కే ఎర్రన్న రు.1405000 లకు హక్కులు దక్కించుకున్నారు. కాల పరిమితి 01032026 నుండి 1003 2027 వరకు హక్కులు కలిగి వుంటాయని ఈఓ తెలిపారు.ఆలయ అర్చకులు మహేష్ శర్మ రామశేఖర్ శ్రీరాములు సురేష్ గోపి సిబ్బంది రమేష్ బాబు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఏకీకృత కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వేను సచివాలయ ఉద్యోగులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఓ గోపికృష్ణ సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ మండంలో మొత్తం 12,271 కుటుంబాలుండగా, ప్రస్తుతం 8,535 కుటుంబాల్లో సర్వే పూరైందన్నారు. పెండింగ్‌లో వున్న 3,736 కుటుంబాల సర్వేను సచివాలయల పరిధిలోని అన్ని శాఖలకు చెందిన సచివాలయ సిబ్బంది సర్వేలో పాల్గొని త్వరగా పూర్తి చేయాలన్నారు. సర్వేపై నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. జూపాడుబంగ్లా మండలంలో సర్వే 69.55 శాతం పూరైయి జిల్లాలో రెండవ స్థానంలో నిలిచామన్నారు.

## రీ సర్వేపై అవగాహన సదస్సు




**హొలహర్వి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త ;** గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని అర్ధగేరి గ్రామంలో భూ రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో రీ సర్వే చేయడం జరుగుతుందన్నారు. రీ సర్వే వల్ల రైతులు భూమి హద్దులు గుర్తించి రైతుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల సర్వేయర్ మంజులభార్గవి, వీఆర్వోలు వీరేష్, హనుమంతు, బ్రహ్మానందం, సతీష్, వీరేష్, రైతులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుడు మృతి



**మహానంది, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మహానంది మండలం పుట్టుపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు పెద్ద నాగన్న అనారోగ్యంతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దిన్, ఏఐటియుసి జిల్లా నాయకులు మురళీధర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు ప్రతాప్, సిపిఐ మండల కార్యదర్శి సామేలు, సిపిఐ నాయకులు రిటైర్డు టీచర్ రాజ, రైతు సంఘం నాయకులు రాజు, గురుమూర్తి, అబ్బీపురం తుపాకుల వెంకటేష్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు ముర్తుజా బి, వెంకటమ్మ, దస్తగిరి పాల్గొని మృతదేహంపై ఎ ర్రజెండా కప్పి నివాళ్లు అర్పించారు.

## హిందూ స్మశాన వాటికలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించవద్దు

**- ఎమ్మెల్యేకు వినతి**



**పాములపాడు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పాములపాడు మండల కేంద్రంలోని హిందూ స్మశానవాటిలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించవద్దని ఎమ్మెల్యే జయసూర్యకు గ్రామస్థులు కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, సత్యమయ్య, పెద్ద సుబ్బారెడ్డి, నాగరాజు, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి వినతిపత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ స్మశాన వాటిక గ్రామానికి సరిపడునంతలేదని జనాభా ప్రాతిపదికన స్మశానవాటికి చాల చిన్నదిగా ఉందని అక్కడ పబ్లిక్ టాయిలెట్లు నిర్మించరాదని ఎమ్మెల్యేకు తెలియపరిచారు. స్పందించిన ఎమ్మెల్యే పరిశీలించి ప్రత్యామ్నాయం చూడాలని తహశీల్దార్, ఎంపీడివోకు అదేశించారు.

## మద్దమాంబ జాతరలో రాతిదూలం పోటీలు



**మద్దికెర, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో మద్దమాంబ జాతర సందర్భంగా 10వ ఏటా రాతి దూలాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి విజేత రామాంజనేయులు పీర్‌పల్లె, రెండో విజేత విద్య ఓబుల్‌రెడ్డి, మూడో విజేత తిరుపాల్‌రెడ్డి, నాలుగో విజేతకు బహుమతులను అందించారు. కే.శే. ఎస్వీ ప్రసాద్‌యాదవ్ కుమారులు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ నిర్వాహకులు రూ.30,116 నగదు బహుమతిని అందించారు.

## డాక్టర్.శ్రీనివాసరెడ్డి నిర్లక్ష్యంతోనే బాలుడు మృతి

**- మృతదేహంతో ఆసుపత్రి వద్ద ధర్నా**



**నందికొట్కూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** పట్టణంలోని అనసూయ హాస్పటల్ నందు చికిత్స పొందుతు రెహమాన్ (6) అనే బాలుడు మృతిచెందాడు. గత నెల 8వ తేదీన పట్టణం లోని కుమ్మరిపేటకు చెందిన షేక్ అబిదాభాను, షాకీర్‌బాష దంపతుల కుమారుడుకి జ్వరం,జలుబు,దగ్గు రావడంతో అనసూయ హాస్పటల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి వద్ద చికిత్స చేయించారు.ఎంత మాత్రం తగ్గక పోవడంతో మళ్ళీ 26వ తేదీన వైద్యుని సం ప్రదించి ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతు 3వ తేదీ అర్ధరాత్రి బాలుడు మృతి చెందాడు. దీంతో మృతుని తల్లిదండ్రులు డాక్టర్‌ను మా పిల్లవాడికి తగ్గలేదు మేము కర్నూలుకు పోతామన్న డాక్టర్ వినకుండా చికిత్సలు చేశారని ఆయన నిర్లక్ష్యం కారణంగా మా పిల్లాడు మృతి చెందాడని మృతదేహంతో హాస్పటల్ వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అక్కడికి చేరుకొని వారితో చర్చించి డాక్టర్ పై కేసు నమోదు చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. అనంతరం బాలుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు భాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అలాగే నిర్లక్ష్యం వహించిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వైభవంగా శ్రీశ్రీదస్తగిరి స్వామి 270వ ఉపుసు

**ఆస్పరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ములుగుంద గ్రామంలో వెలుగొందుతున్న శ్రీశ్రీదస్తగిరి స్వామి 270వ ఉపుసు ఉత్సవలు భుధవారం అంగరంగ వైభవంగా కమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములవారి మునివళ్ళు మున్‌తాన్‌పీరాసాహెబ్, షంశుద్దీన్‌సాహెబ్, దాదాపీర్‌సాహెబ్, హాఫీజ్‌రహంతుల్లా,సాహెబ్, అహ్మద్ హుసేనిసాహెబ్, మాసుంపీరా, రోషన్‌పీరాసాహెబ్ ఆధ్వర్యంలో దర్గాలో సమాధికి పుష్పాలంకరణ చేశారు. ముందుగా స్వామివారి అశ్వాన్ని ఊరేగింపు నిర్వహించారు. రాత్రి గ్రామపెద్దలు సమక్షంలో భక్తిరసములతో కూడిన పూజలు అత్యంత వైభవంగా చేశారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు భారీగాఆ తరలివచ్చి పూజలు చేశారు. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాఆటు జరుగుతాయని నిర్వాహాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపిటిసులు లక్ష్మిదేవి, వీణారెడ్డి, మాజి సింగిల్ విండో చైర్మన్ చిన్నాయప్ప, సొసైటి సీఈఓ నరసింహుడు, నాయకులు తిక్కయ్య, డిష్ హనుమంతు, కరుణాకర్, యల్లప్ప, భక్తులు పాల్గొన్నారు.

**స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తనయుడు:**



శ్రీదస్తగిరి స్వామి 270వ ఉరుసు ఉత్సవాల సంధర్భంగా ఆలూరు ఎమ్మెల్యే భూషినే విరుపాక్షి తనయుడు వైసిపి యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి భూషినే చంద్రశేఖర్ దర్గాను సంధర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ చిన్నాయప్ప, రైతు విభాగం కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, బొబ్బిలి మనోహర్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా సెక్రటరీ కన్న, జిల్లా కార్యదర్శి మసాల ప్రకాష్, కరుణాకర్, యల్లప్ప, కాక ప్రభాకర్, తెవుల ప్రకాష్‌యాదవ్, వడ్డే వెంకటేష్, మల్లి, భరత్ పాల్గొన్నారు.

## తిరుమల లడ్డులో కల్తీ నిజం



**ఆలూరు,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన విషయం నూటికి నూరు శాతం వాస్తం అని అలూరు జనసేన ఐటి కోఆర్డీనేటర్ బోయ రంజిత్‌కుమార్ స్పష్టం చేశారు. బుధవారం స్తానిక ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ విషయం రాజకీయ ఆరోపణ కాదని, సిట్ దర్యాప్తుఓ తేలిన నిర్ధారిత నిజమని ఆయన తెలిపారు. సిట్ నివేదిక ప్రకారం లడడ్డు తయయారీలో వాడిన నెయ్యిలో హానికర రసాయనాలు జంతుకొవ్వు మూలంగా వచ్చినవివని శాస్త్రవేత్తలు అభిప్రాయపడినట్లు తెలిపారు. కోట్లాది హిందువుల విశాసానికి ప్రతీక అయిన తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేయడం ఘోర అపచారమని ఆయన పేర్కొన్నారు. జనసేన కార్యకర్తలు మున్నా, రాజశేఖర్, యశోద, విజయ. బడేసాహెబ్, చంద్ర, అబ్దుల్ పాల్గొన్నారు.

## బొందిమడుగుల రమేష్ హత్య కేసులో 12 మంది అరెస్టు

**- డియస్పీ వెంకటరామయ్య**



**పత్తికొండ,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** ఈ నెల 30న సంచలనం రేపిన తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామానికి చెందిన ఎమ్మార్పిఎస్ నాయకుడు టి.ఎం.రమేష్ హత్యకేసులో 12 మందిని అరెస్టు చేసినట్లు పత్తికొండ డియస్పీ వెంకటరామయ్య తెలిపారు. బుధవారం డియస్పీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో డియస్పీ మాట్లాడుతు బోయ బింతరాల రహదారిలలో సాయంకాలం వాకింగ్ చేస్తుండగా ట్రాక్టర్‌తో గుద్ది గుంతలో పడిన అతనిని రాళ్ళు, రాడ్లతో దాడి చేసి వెళ్ళారని, డీలరు రంగస్వామి ఆ సమయంలో వస్తున్న ఆయన ఒకటే ఊరికి చెందిన వ్యక్తులని ఇలా చేయడం మంచిది కాదన్నారు. బొందదిమడుగుల గ్రామానికి చెందిన ఆమ్లెట్ గ్రామమైన లింగందొడ్డి గ్రామానికి చెందిన లాలు వలి ప్రోత్సాహంతో కుటుంబ వ్యవహారాల్లో కక్షలు పెట్టుకొని హత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. 12 మంది ముద్దాయిలను అరెస్టు చేసినట్లు రూరల్ సి.ఐ.పులిశేఖర్, తుగ్గలి ఎస్సై మల్లికార్జున తెలిపారు.

## బురుజులలో ఫీల్డ్ డే నిర్వహణ



**మద్దికెర, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త;** మండలంలోని బురుజుల గ్రామంలో కేవీకే సమన్వయకర్త రాఘవేంద్ర చౌదరి ఆధ్వర్యంలో బుధవారం ఫీల్డ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూనెగింజల సాగుకు అనువైన ప్రాంతం అని, కుసుమ సాగు (ఐఎస్‌హెచ్-764) వల్ల మంచి ఆదాయం, తక్కువ పెట్టుబడి వస్తుందని తెలిపారు. అలాగే రైతులకు భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం నుంచి ఐసీహెచ్-5 ఆముదం రకం ఈ ప్రాంతానికి అనువైన రకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ నూనెగింజల పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు దుర్గాప్రాద్, సెంథిల్, తంగవేల్, ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు ఆర్.నజీరుద్దీన్, రమాదేవి, ప్తికొండేడీప ఎ.మోహన్ జయకుమార్, మద్దికెర ఏఓ రవి, ఏఈఓ భోజరాజు పాల్గొన్నారు.

## పేదకుటుంబాలకు సాయం అందించిన ఈబీజీ గోవింద్‌గౌడ్



**హొళగుంద, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త;** టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ పేద కుటుంబాల వివాహాలకు సాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకుంటున్నాడు. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్ననరు. సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్నాడు. మండలకేంద్రమైన హొళగుందకు చెందిన శివస్వామి వారు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ నివాసానికి బుధవారం వచ్చి పేద కుటుంబాలకు చెందిన ఆడ పిల్లలకు సాయం అందించే అంశంపై ఈబీజీ గోవింద్‌గౌడ్, ఈబీజీ రాజేంద్రగౌడ్‌తో చర్చించారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆడపిల్లల వివాహానికి అవసరమైన తాళిబొట్లు అందించాలని శివస్వామి కోరగా, ఈబీజీ గోవింద్‌గౌడ్, రాజేంద్రగౌడ్ వెంటనే స్పందించి తాళిబొట్లను అందించారు. ప్రతి సంవత్సరం ఇలాగే పేద కుటుంబాలకు చెందిన ఆడ పిల్లల వివాహాలకు తాళిబొట్లు అందించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని ఈబీజీ గోవింద్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా శివస్వామి మాట్లాడుతూ ఈబీజీ గోవింద్‌గౌడ్, రాజేంద్రగౌడ్‌ల సేవా కార్యక్రమాలు నలుగురికి ఉపయోగ పడుతున్నాయన్నారు. ఇలాంటి సేవలను కొనసాగించాలని కోరారు. శివయ్య ఆశీస్సులు వారికి ఎల్లప్పుడూ ఉంటాయని ఆశీర్వదించారు. శివస్వాములు టీడీపీ సీనియర్ నాయకులు దీడి నాగప్ప, దీడి మల్లయ్య, టీడీపీ నాయకులు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించాలి..!



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వము మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించాలని పేరును మార్పు చేస్తే సహించమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ రాజ్ , సీనియర్ నాయకులు జగతప్ప లక్ష్మన్నలు అన్నారు బుధవారం వారు మండల కేంద్రమైన పెద్దకడబూరులో విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపాధి కల్పించేందుకు అప్పట్లో సోనియా గాంధీ ప్రధాని మన్మోహన్ సింగ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలో లక్షలాదిమందికి పేద ప్రజలకు ఉపాధి కల్పించారన్నారు రాజకీయ దుర్దేశంతో నేడు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వము వి.బి.జి రాంజీగా పేరు మార్పు చేయడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే ఈ పేరును బిజెపి ప్రభుత్వం రద్దు చేయాలని లేకపోతే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు నేడు ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వము కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఎన్ఆర్ ఈజీఎస్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు.

## వరల్డ్ క్యాన్సర్ డే: అమీలియో హాస్పిటల్‌లో అవగాహన




**కర్నూలు హాస్పటల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా అమీలియో హాస్పిటల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేక్ కట్ చేసి క్యాన్సర్‌పై అవగాహన పెంచారు. వైద్యులు క్యాన్సర్ నివారణకు సమతుల ఆహారం, ఆరోగ్యకర జీవనశైలి, పొగతాగడంమద్యం సేవించడం మానుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని తెలిపారు. ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని వివరించారు. డా. బి. రేవతి (మెడికల్ ఆంకాలజిస్ట్), డా. శ్రీనివాసులు (రేడియేషన్ ఆంకాలజిస్ట్), డా.లక్ష్మీప్రసాద్ చాపే(ఎండి) పాల్గొన్నారు. సమాజంలో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## మోహననబాబు యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలి



**దేవనకొండ, ఫిబ్రవరి 04, ప్రభావతార్త;** విద్యార్థి సంఘాల నేతలను కిడ్నాప్ చేసిన మోహన్‌బాబు యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్, డీవైఎఫ్ఐ మండ లాధ్యక్షులు మహేంద్ర, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రామాంజనేయులు అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ అధిక ఫీజులు వసూళ్లను అరికట్టాలని, యూనివర్సిటీల్లో జరుగుతున్న అవకతవకతలపై సమగ్ర విచారణ జరిపించాలని తిరుపతి కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాల నేతలను మోహన్‌బాబు యూనివర్సిటీ బౌన్సర్లు కిడ్నాప్ చేసి దాడి చేయడం అమానుషమన్నారు. వెంటనే విచారణ చేపట్టి యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. విద్యార్థి యువజన సంఘాల నాయకులు నరేష్, మహేష్, చిన్నరాయుడు, రాము, రాముడు, నారాయణ, హరి, శివ పాల్గొన్నారు.

## 12 న మహానందికి ప్రభుత్వ సలహాదారులు

**మహానంది, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రవచన చక్రవర్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఈనెల 12న మహానంది క్షేత్రానికి వస్తున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి, వేదపండితులు రవిశంకర్ అవధానిలు బుధవారం తెలిపారు. మహానంది దేవస్థానం ప్రాంగణంలోని నూతనంగా కర్నూలు వాస్తవ్యులు పోగుల మహేశ్వర్‌రెడ్డి,చంద్రశేఖరమ్మల సహకారంతో సుమారు రూ.30 లక్షల ఖర్చుతో తీర్చిదిద్దబడిన కళావేదిక సభా ప్రాంగణాన్ని ప్రారంభించి అందులో తొలి కార్యక్రమం చాగంటి వారి ప్రవచనాలు వినిపించేలా ఆలయ కార్యనిర్వాహణ అధికారి ప్రత్యేక కార్యక్రమాన్ని ఈవో శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేశారు. సాయంత్రం ఐదు గంటల నుండి గురువుగారి ప్రవచనం జరుగుతుందన్నారు. నందీశ్వరవైభవం గురించి వారు ఉపన్యసిస్తారు.

# స్పీకర్ సౌండ్ తగ్గించమన్నందుకు.. అయ్యప్పమాల దారుని ఇంటిపై దాడి

**– పోలీసు స్టేషన్ ఎదురుగా ధర్నా చేసిన మాలాదారులు**

**– చర్చివారిపై చర్య తీసుకోవాలని రోడ్డుపై బైఠాయింపు**



**నందికొట్కూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పట్టణంలోని మారుతినగర్‌లో ఓ చర్చివద్ద మంగళవారం రాత్రి నిర్వాహకులు ఎక్కువ సౌండ్‌తో పాటలు పెట్టడంతో ఆ ప్రాంతంలో నివాసం ఉన్నవారు సౌండ్ తగ్గించాలని, పరీక్షల సమయం కావున ఇబ్బంది అవుతుందని చెప్పడంతో ఇరువర్గాల మధ్య కొంత ఘర్షణ చోటు చేసుకుంది. అయితే బుధవారం ఉదయం సౌండ్ తగ్గించమన్నందుకు అయ్యప్పమాల ధరించిన వ్యక్తి ఇంటితో పాటు మరికొందరి ఇళ్ళపై చర్చి నిర్వాహకులు మూకుమ్మడిగా దాఢి చేసి చితక భాధడంతో వారంత పోలీసు స్టేషన్ వద్దకు చేరుకొని ధర్నా చేసి రోడ్డుపై భైఠాయించారు. మరోవైపు చర్చినిర్వాహకులు మాపై దాడి చేశారని వారు స్టేషన్‌కు రావడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కేసు నమోదు చేస్తామని పోలీసులు సర్ధిచెప్పేందుకు ప్రయత్నించారు. ఇంతలో శివమాలదారులు, బిజెపి నాయకులు, మహిళలు రోడ్డుపైకి వచ్చి అయ్యప్పమాల, శివదీక్ష మాలదారులకు మద్దతుగా నినాదాలు చేస్తు జై శ్రీరామ్, ఆంజనేయస్వామి మాన్యంలో చర్చి నిర్మించారని మా భూమి మాకు ఇవ్వాలని, అలాగే దాడి చేసిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ ఇవ్వాలని నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తతగా మారింది. పరిస్థితి చేయిదాట కుండా పట్టణం సి.ఐ. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి గట్టిభంధోబస్తు ఏర్పాటు చేశారు. మరో వైపు మాపై దాడి చేశారని మాకు తీవ్రగాయాలు అయ్యాయని చర్చి నిర్వాహకులు పోలీసులను ఆశ్రయించారు. దాదాపు మూడు గంటలపాటు ధర్నా చేయడంతో ట్రాఫిక్ తీవ్రంగా స్థంభించింది. పట్టణంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ సంఘటనపై ఆత్మకూరు డియస్పీ నందికొట్కూరు చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష..!

**: నమశ్శివాయ నామస్మరణతో మార్మోగిన నంది ఆలయం**

**: భిక్షాటన చేసి భక్తులకు నిత్య అన్నదానం గురు స్వామి నరసింహ స్వామి**



**ఎమ్మిగనూరు క్రైం, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు లక్ష్మిపేట కాలనీ లో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన డబుల్ నంది స్వామి ఆలయంలో శివ దీక్షలు గత కొద్ది రోజుల నుంచి ప్రారంభమయ్యాయి. ఎక్కడైనా శివాలయంలో నంది ఒక్కటే ఉండటం చూశాం.. కానీ ఇక్కడ రెండు నదులు వెలిశాయి.. అందుకే ఈ శివాలయానికి డబుల్ నంది అనే నామకరణం చేశారు. శివ స్వాముల ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయ మార్మోగింది. ఆలయంలోని అభిషేక మండపం లో ఆలయ ప్రధాన అర్చకులు అధ్వర్యంలో అధిక సంఖ్యలో శివ భక్తులు శివుడి మాలధారణ ధరించారు. నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివమాల ధారణ వేశారు. ప్రతి యేట శివరాత్రి ముందు శివుడి మలధారణ చేసి, శివరాత్రి నాడు లింగొధ్భవ సమయంలో మాల విరమణ చేస్తారు. అయితే దాదాపు 32 సంవత్సరాల నుండి ప్రతియేటా శివుడి మాల వేసుకోవడం అనవాయితీగా వస్తుంది. మానవుడు భగవత్ దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి, సిరి సంపదలు, సుఖ సంతోషాలు కల్గుతాయని భక్తుల విశ్వాసం..దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష, లయకారుడైనా శివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకం.. అందుకే శుభకరుడైన మహశివుడిని భక్తులు కొలుస్తారు.దీక్షల్లో అత్యుత్తమైనది శివదీక్ష.. మహాశివరాత్రి వరకు 41 రోజుల పాటు శివమాల ధరిస్తారు..ప్రతి రోజు సూర్యోదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఇలా ప్రతి రోజు కఠిన నియామాలతో శివుడిని పూజిస్తూ.. కఠిక నేలపై నిద్రిస్తారు.. వీటిలో శివ దీక్షలు మహామండలం 108 రోజు, మండల దీక్ష 41 రోజులు, అర్థమండల దీక్ష 21 రోజులు 11 రోజులు ధరిస్తారు.. శివమాల ధరించే స్వాములు కఠిన నియమాలు పాటిస్తారు.. తప్పనిసరి సరిగా శివుడికి అభిషేకం చేసిన తర్వాతనే లింగం ధరించిన స్వాములు మాలలు వేస్తారు.. చందన వర్ణం వస్త్రాలను ధరించి, నుదుట విభూతి, కుంకుమ చందనం, మెడలో రుద్రక్షమాల ధరిస్తారు. దీక్ష సమయంలో మంచి నియమాలు పాటిస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని ఆర్చకులు తెలిపారు. అంతే కాకుండా భక్తులకు ఉచిత అన్నదానం కోసం ఇంటి ఇంటికి భిక్షాటన చేసి బియ్యం సేకరించి రోజు నిత్య అన్నదానం కార్యక్రమం చేపడుతారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధించడం కోసం..



**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** యలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మీద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పక్క రాష్ట్ర ముఖ్య మంత్రి అయిన రేవంత్ రెడ్డి తో కుమ్మక్కు అయ్యి రాయలసీమ ప్రయోజనాలని తాకట్టు పెట్టి రాయలసీమని ఎడారి చేయాలనుకుంటున్నారని, చంద్రబాబు అప్పట్లో ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు తెలంగాణ ప్రభుత్వం కట్టిన ఏ ప్రాజెక్ట్ అనుమతి తీసుకున్నారు అని నిలదీశారు. మీ కుమారుడు ఏమో ఒక్క టీఎంసీ నీటి కోసం రాష్ట్రాలు, దేశాలు, యుద్ధాలు చేసిన రోజులు ఉన్నాయి అని అంటారు. మీరేమో 4 టీఎంసీ లే కదా అని హేళన చేస్తున్నారు అని విమర్శించారు.పోతిరెడ్డిపాడులో వైస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధించడం కోసం ఫిబ్రవరి 5వ తేదీన జరగబోయే భారీ బహిరంగ సభకి రాయలసీమ నాయకులకి, కార్యకర్తలకి, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.కార్యక్రమంలో నగర మేయర్ బి వై రామయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు, జిల్లా నాయకులు పాల్గొన్నారు

# రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం పోరాటం చేస్తాం



**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** పోతిరెడ్డిపాడు దగ్గర భారీ బహిరంగ సభకు సంబంధించి, చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమం పోస్టర్ ను నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డిఅనంతరం మీడియాతో మాట్లాడుతూ5 తేదీ జరగబోయే భారీ బహిరంగ సభ పోతిరెడ్డిపాడు గ్రామంలో నిర్వహించనున్నామని తెలిపారు. రాయలసీమకు జరిగే అన్యాయాన్ని తెలిపేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, రాయలసీమ ఎత్తిపోతల పథకం లేక పోతే, సీమలోని అన్ని ప్రాంతాలు కరువుతో అల్లాడుతాయని తెలిపారు.సీమ ఎత్తిపోతల పథకాన్ని 90 శాతం పనులను పూర్తి చేస్తే 10 శాతం పనులను జరుగకుండా చంద్రబాబు అడ్డుపడుతున్నారనీ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సీమ వాసులు అందరూ పార్టీలకు అతీతంగా పాల్గొనాలి అని పిలుపునిచ్చారు.. రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం పోరాటం చేస్తాం. 1990 నుండి చంద్రబాబు సీమ ద్రోహి గా మారారు..రాయలసీమ ప్రజలకు నీరు అందించే దాకా తమ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించిన కాటసాని

# రైతులకు సాగునీరు అందించేందుకు పడ్డ కష్టం ఫలించింది

**– ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః** రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు గతంలో రైతులు మేం పడ్డ కష్టం ఫలించిందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. బుధవారం దొర్నిపాడు మండలం కెసికెనాల్ 24వ బ్లాక్ వద్ద నీటి లెవెల్స్ ను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత వ్వంలో రైతులకు సాగునీరు అందక చాల ఇబ్బందులు పడ్డారని మన ప్రభుత్వంలో ఈరోజు వరకు కూడ చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. పుష్కలంగా పారుతున్న నీటినిచుస్తుంటే కష్టాలన్ని మరిచిపోతున్నామని రైతులందరు చాల సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డీసీలతో డబ్ల్యుఏలతో మీటింగ్ పెట్టుకొని వాటి పరిష్కారం కోసం చర్చించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత వ్వంలో పోలవరం అంటే అర్థం తెలియనివారు కూడ మంత్రిగా పనిచేశారని అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ గురించి గత ప్రభుత్వంలో మేం 80శాతం పనులుచేశామని వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. రూ.3800 కోట్ల రూపాయల ప్రాజెక్టులో రూ.882 కోట్లు వైసీపీ నాయకులు వాడుకొని కేవలం మట్టితీయడం కోసమే అన్నికోట్లు వాడుకున్నారంటే మీరు ఎంత అవినీతిపరులో అర ్థం అవుతుందోనని అరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలు విని వారికి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ ఆళ్లగడ్డ మండల కార్యదర్శి పత్తి పాపిరెడ్డి, నక్కల దిన్నె శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకుడు సిద్ది సత్యం, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతిపాఠశాలలో న్యూట్రీషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలి

**– ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-7 కింద మంజూరైన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించాలి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, ఫి బ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధిః** పిఎం శ్రీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేయాలనే ఉద్దేశంతో ప్రతిపాఠశాలలో తప్పనిసరిగా న్యూట్రిషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని జిలా ్ల కలెక్టర్ రాజకుమారి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో పిఎం శ్రీ పాఠశాలల్లో 2024-25 ఆర్థికసంవత ్సరానికి సంబంధించిన ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-7 కింద మంజూరైన పనుల పురోగతిపై ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఇంజనీర్లలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డిఈవో జనార్ధన్‌రెడ్డి, ఎస్ఎస్ఏ పీఓ నిత్యానందరాజు, సమగ్ర శిక్ష ఈఈ సంపత్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు విడుదల చేస్తుందన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి పాఠశాలలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తు మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని ప్రధానోపాధ్యా యులు, సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. ఫేజ్-1 పనులకు సంబంధించి ఇంకా రూ.9.53 లక్షల మేర వ్యయం చేయాల్సి ఉందని, ఆ నిధులతో పెండింగ్‌లోఉన్న న్యూట్రిషన్ గార్డెన్లు, మరుగుదొడ్లు, వర్షపునీట సంరక్షణ, తదితర పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ఫేజ్-2 కింద మొత్తం 24 పనులకు మంజూరు చేయగా కెమిస్ట్రి ల్యాబ్, కంప్యూటర రూం, లైబ్రరీ, బయాలజీల్యాబ్ వంటి సదుపాయాలకు సంబంధించి ఇంకా రూ.2.30 కోట్ల వ్యయం చేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా ఫిబ్రవరి 10వ తేదిలోపు బిల్లులు అప్లోడింగ్ తప్పనిసరిగా పూర్తిచేయాలని లేనిపక్షంలో బిల్లులు అప్లోడింగ్ చేసే అవకాశం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫేజ్-7 కింద 21 పనులకు మంజూరు చేయగా వాటి కోసం రూ.2.14 కోట్ల నిధులు కేటాయించారని అందులో భాగంగా రూ.50 లక్షల మేర వ్యయం చేసేలా స్పష్టమైన కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

# రాయలసీమ యూనివర్సిటీలో.. గొడవలు

**: ఇరు వర్గాల విద్యార్థులు పరస్పరదాడులు**





**కర్నూలు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త :** రాయలసీమ యూనివర్సిటీలో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. ఈఘర్షణలో విద్యార్థులు గాయ పడ్డారు. కాగా ర్యాగింగ్ జరిగిందన్న కోణంలో మొదట కలకలం రేగింది. కానీ అది ర్యాగింగ్‌ాదని తేల్చడంతో పాటు.. ఒక అమ్మాయి విషయంలో విద్యార్థులు గొడవపడ్డారని పోలీసులు పేర్కొంటు న్నారు. కాగా ఈ గొడవలకు పాల్పడ్డ ఇరు వర్గాల విద్యార్థులు వివిధ వర్గాల అండదండలు ఉన్నవారు కావడంతో.. వివాదం మరింత ముదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి యూనివర్సిటీ యాజమాన్యంతో పాటు పోలీసులు కూడా ఈ విషయంపై అప్రమత్తంగా ఉన్నారు. కర్నూలులోని రాయలసీమ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. మంగళవారం రాత్రి యూనివర్సిటీ ప్రాంగణంలో బీటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థి మహేష్, ఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఓబులేసు మధ్య గొడవ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓబులేసుతో పాటు మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న కర్నూలు తాలూకా యుపిఎస్ ఎస్సై మోహన్ కిషోర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గాల విద్యార్థులను విచారించారు. మహేష్ కు ప్రతిపక్షానికి చెందిన స్థానిక నాయకుల అనుచరులతో సంబంధాలు ఉన్నాయనే సమాచారం ఉండగా, ఓబులేసుకు విద్యార్థి సంఘాలతో అనుబంధం ఉందని సమాచారం.

ఈ ఘటనను ఖండిస్తూ పీజీ విద్యార్థులు సీమ కృష్ణ రాథోడ్, రామకృష్ణ, సందీప్ నాయక్ తదితరులు దాడికి పాల్పడిన విద్యార్థులను యూనివర్సిటీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. బుధవారం విద్యార్థులు ర్యాలీగా వెళ్లి పరిపాలన భవనాన్ని ముట్టడి చేసి ధర్నా నిర్వహించారు. యూనివర్సిటీలో సాధారణ విద్యార్థులపై దాడులు జరగడం దుర్మార్గమని, ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ధర్నా సందర్భంగా యూనివర్సిటీ అధికారులతో విద్యార్థులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వీసీ వెంకట బసవరావు హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు. అయితే ఈ వివాదం ఇంతటితో ముగిసిపోతుంది అన్న నమ్మకం లేక పోలీసులు మరికొన్ని భద్రతా చర్యలు తీసుకున్నారు

# క్యాన్సర్ నిర్మూలనకు.. సమిష్టి పోరాటం

**– అవగాహన సదస్సులో ఎమ్మెల్యే కీలక పిలుపు**




**ఆదోని ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్డి హాస్టల్ నందు నిర్వహించిన క్యాన్సర్ అవగాహన సదస్సు ప్రజారోగ్య పరిరక్షణ దిశగా ఒక చారిత్రాత్మక అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరై సదస్సును ఉద్దేశించి ప్రజలను చైతన్యపరిచేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "క్యాన్సర్ అనేది శాపం కాదు.. నిర్లక్ష్యమే ప్రమాదం" అని స్పష్టం చేశారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నియంత్రించవచ్చని, అందుకు ప్రజలు భయపడకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యమే అసలైన సంపదని, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, పొగతాగడం వంటి అలవాట్లను త్యజించడం ద్వారానే క్యాన్సర్‌ను నివారించగలమని వివరించారు. ప్రభుత్వం ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తోందని, గ్రామస్థాయిలో ఆశా వర్కర్లు, వైద్యుల సహకారంతో క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్యాన్సర్ నిర్మూలన లక్ష్యంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమం లో డా గంగాధర్,డా గోపినాథ్,డా కేఎస్ వినయ్ కుమార్,డా సైఫుయాల్లా,బీజేపీ నాయకులు మెరియని చిన్న బసప్ప,విట్ట రమేష్,ఉపేంద్ర కుమార్,డా సందీప్ మునిసిపాల్ హెల్త్ ఆఫీసర్ ,నర్సి ంగ్ కాలేజ్ విద్యార్థులు,ఒకేషనల్ కాలేజ్ విద్యార్థులు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే



**నందికొట్కూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.ఆర్.సూర్య నారాయణ ఆదేశాల మేరకు నందికొట్కూరు ఏపిజిఈఏ సంఘం సభ్యులు ప్రభుత్వ ఉద్యోగుల వివిధ రకాల ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్యకు అందజేశారు. సమస్యలను అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో సంధర్భానుసారంగా ప్రస్థావించి వాటి పరిష్కారానికై ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా చూడాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. జిల్లా చైర్మన్ నాగేంద్రప్ప మాట్లాడుతు ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్సనర్లకు సంక్రమించి ఇప్పటికే మంజూరు అయిన వివిధ ప్రయోజనాలు దాదాపు రూ..35 వేల కోట్లకు పైగా ఉందని, ఇంకా మంజూరు కావలసిన వేతన సవరణ, 4 విడతల డి..ఏ.సరెండర్ సెలవులు తదితర ప్రయోజనాలు వాటి అంచనా మరికొన్ని వేలకోట్లు ఉంటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇన్ని వేల కోట్ల రూపాయల చెల్లింపు ప్రభుత్వానికి అసాధ్యంగా మారిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ పరిష్కార మార్గంగా ఏపిజిఈఏ సంఘం బాకీకి...భూమి అనే ప్రతిపాదనను అటు ప్రభుత్వానికి నివేదించి..ఇటు రండి టీ..తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల దగ్గరకు తీసుకెళ్ళడం జరిగిందని తాలుకా అధ్యక్షులు రాగిని నర్సరాజు అన్నారు. దీంతో స్పంధించిన ఎమ్మెల్యే యావతత్తు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్సనర్ల పక్షాన సి.పి.ఎస్, రద్దు చేసి ఓపిఎస్ ను పునర్దురించాలన్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం తాలుకా అధ్యక్షుడు నరసరాజు, కార్యదర్శి పి.భువనేశ్వరీ, కోశాధికారి రాముడు, ఉపాధ్యాక్షుడు కృష్ణమూర్తి, నూరుల్లా సంయుక్తత కార్యదర్శి శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మద్దిలేటిరెడ్డి సేవలు మరువలేనివి



**బనగానపల్లె ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** సుప్రసిద్ధ సముద్ర శాస్త్రవేత్తగా డాక్టర్ ఎంపీ మద్దిలేటి రెడ్డి గారు దేశానికి అందించిన సేవలు మరువలేనివి అని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి కొనియాడారు. కర్నూ లు టీజీవి కళాక్షేత్రంలో తెలుగు కళా స్రవంతి కర్నూలు అధ్యక్షులు ఎస్ఎండి ఇనాయ తుల్లా ఆధ్వ ర్యంలో కీ.శే. ఎంపీ మద్దిలేటి రెడ్డి గారి ప్రథమ వర్ధంతి సభను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ ఎంపీ మద్దిలేటి రెడ్డిగారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ ఎంపీ మద్దిలేటి రెడ్డి గారు రచించిన పుస్తక ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాఉయ్యాలవాడ మండలం సుద్దమళ్ళ గ్రామ వాస్తవ్యులు , సుప్రసిద్ధ సముద్ర శాస్త్ర వేత్త డాక్టర్ ఎంపీ మద్దిలేటిరెడ్డి గారితో తనకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. ఆయన తెలుగు కళా స్రవంతిని స్థాపించి అసాధారణ సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. డాక్టర్ ఎంపీ మద్దిలేటి రెడ్డి రచించిన సముద్ర శాస్త్రాన్ని ప్రపంచంలోని అన్ని యూనివర్సిటీల్లో పాఠాలుగా బోధిస్తున్నారన్నారు. లండన్ లోని లైబ్రరీలో వరల్డ్స్ హూ ఈజ్ హూ అనే పుస్తకంలో ఇండియా నుండి పేర్కొదగిన ముగ్గురు ప్రముఖులలో డాక్టర్ ఎంపీ మద్దిలేటి రెడ్డి గారు ఒకరన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత , రిటైర్డ్ హెచ్ఎం కీ.శే.గోవిందరెడ్డికి సొంత సోదరుడు డాక్టర్ ఎంపీ మద్దిలేటిరెడ్డి అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు ఓబులయ్య, కళా స్రవంతి కార్యదర్శి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు సైబరు నేరస్తులు అరెస్టు



**కోవెలకుంట్ల, పిబ్రవరి 4,ప్రభాతవార్త :** జిల్లా యస్పి ఆదేశాల మేరకు కోవెలకుంట్ల సిఐ హనుమంతునాయక్ పర్యవేక్షణలో యస్ఐ మల్లికార్జునరెడ్డిలు సిబ్బంది ఇద్దరు సైబరు నేరస్తులను అరెస్టు చేసినట్లు ఆళ్లగడ్డ డియస్పి ప్రమోద్ చెప్పారు. బుదవారం సర్కిల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నకిలీ యస్ఐలమని.. కోవెలకుంట్ల పట్టణంలోని కర్నాటిప్రతాపరెడ్డి వద్దనుండి రూ 30000 అకౌంటు జమ చేసినందుకు కూపి లాగగా మొత్తం చిట్టా బయటపడిందని చెప్పారు. సంజామల మండలం లోనిఅక్కంపల్లె గ్రామానికి చెందిన చంద్రశేఖరు అలాగే తెలంగాణా రాష్ట్రంలోని మహబూబ్ నగరు జిల్లాలో హన్వాడ గ్రామం అడ్రసు ఉందని చెప్పారు. ఇతను కోవెలకుంట్ల పట్టణంలోని కర్నాటిప్రతా పరెడ్డి అనే వ్యక్తికి పోన్ చేసి మీరు కండక్టరు బార్యకు పోన్ చేశారు. ఆమె భర్తకు తెలియగా.. ఆమె క్రిమిసంహారక మందు తాగింది. ఆమెను ఆసుపత్రి చేర్పించారని రూ.. 2లక్షలు ఇప్పుడు కట్టాలని చెప్పారు. అనంతరం అతని మిత్రుడు దాసరి సందీప్‌కుమారు ఇతనిది కూడా హన్వాడ గ్రామమే కండక్టరు భర్తగా పోన్ మాట్లాడారు దీనితో ప్రతాపరెడ్డి భయపడి రూ 30000 అకౌంటులో జమ చేశారని ఇది కోవెలకుంట్ల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయిందని చెప్పారు. ఇలా రెండు నెలల్లో రూ 15లక్షలు దాకా దోచుకున్నారని చెప్పారు దీనితో వీరిద్దరిని,అరెస్టు చేశామన్నారు.

# వృత్తి నైపుణ్యం పెంచుకొని చట్టపరంగా విధులు నిర్వహించాలి

**– జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**



**నంద్యాల, ఫి బ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధిః** పోలీస్ సిబ్బంది సంక్షేమంలో జిల్లా పోలీస్‌శాఖ అన్నిచర్యలు తీసుకుంటుందని వృత్తి నైపుణ్యం పెంచుకొని చట్టపరంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ పేర్కొన్నారు. బుధవారం పోలీసు బలగాలు ఏర్పాటు చేసిన మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొబిలైజేషన్ కార్యక్రమం అనేది ఒక రీ ప్రెష్మెంట్ కోర్సు లాంటిందని మీ దైనందిన విధులలో మెరుగుపరుచుకునేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సమాజంలో చట్టపరిధిలో జరుగుతున్న మార్పులు శాంతిభద్రతలో కొత్తగా తలెత్తే సమస్యలపట్ల అవగాహన కలిగి ఉండాలని వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ ఉద్యోగం అనే ఒక ప్రత్యేకమైనదని, ప్రమాదంతో కూడుకున్నదని విధులు నిర్వహించేటప్పుడు ప్రతిఒక్కరు మనల్ని గమనిస్తుంటారు జా గ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. మీరు నిర్వహించే విధుల్లో ఎసా ్కర్ట్ డ్యూటీ, గార్డ్ డ్యూటి, పికెట్ డ్యూటి, బందోబస్తు విధులు చట్టానికి లోబడి జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఆది మీ ఉద్యోగాన్ని మరియ జీవితాన్ని ప్రమాదంలోకి తీసుకెళ్లి అవకాశం ఉంటుందన్నారు. మొబిలైజేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. సాయుధ పోలీస్ బలగాలు, బిడి టీమ్, ప్రిజనర్స్ ఎస్కార్ట్, స్పెషల్ పార్టీ, పిఎస్ఓలు, డ్రైవర్లు తదితర సిబ్బంది తమకు కేటాయించిన విధుల్లో నైపుణ్యాన్ని పలు మెలకువలు అధికారుల ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు మల్లిఖార్జున గుప్తా, సూర్యమౌళి, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు మంజూనాథ్, సురేష్‌బాబు, పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఆటోలు నడిపిన.. ముగ్గురు డ్రైవర్లపై కేసు నమోదు



**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఎస్పీ జి. విక్రాంత్ పాటిల్, ఆదేశాల మేరకు, డీఎస్పీ జె. బాబు ప్రసాద్ ఉత్తర్వుల మేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఫిబ్రవరి 1 రాత్రి 10.30 గంటల సమయంలో ఎన్.హెచ్.44 జాతీయ రహదారి పై పంచలింగాల సర్కిల్ వద్ద ప్రమాదకరంగా ఆటోలు నడుపుతూ వాహనదారులను భయభ్రాంతులకు గురి చేసిన ముగ్గురు ఆటో డ్రైవర్లను పోలీసులు గుర్తించారు. మమతా నగర్‌కు చెందిన కె. శివమల్లేష్, పేరపోగు అఖిల్, అశోక్ నగర్‌కు చెందిన గనమూరు జయసింహ పై కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సి.ఆర్.న్నె.15/2026 కింద కేసు నమోదు చేశామని ట్రాఫిక్ సి.ఐ. యస్. మనసురుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాద డ్రైవింగ్‌కు సంబంధిత మూడు ఆటోలను ఆర్టీఓ కర్నూలుకు రిపోర్టు ద్వారా పంపినట్లు ఆయన తెలిపారు.



